# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 8, అక్టోబర్ 2023 16 పేజీలు



## దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



2లో...

# చిట్టీల పేరుతో మోసాలు



బెదిరింపులకు పాల్పడుతున్న యజమానులు

లక్షల రూపాయలు వసూలు

చెప్పా పెట్టకుండా పరార్

అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

అయోమయంలో బాధితులు

2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : అధిక రాబడి వస్తుంది అని అందరికి ఆశ చూపి అందరి చేత చిట్టీలు వేయించి జనాలను మోసం చేస్తున్న ప్రైవేట్ రిజిస్టర్ చిట్‌ఫండ్ సంస్థలు, ప్రైవేట్ చిట్టీ కంపెనీలు వీరు చేస్తున్న మోసాలు వలన బాధితులు లబోదిమంటున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్‌లతో పాటు పలు మండలాలు, గ్రామాలలో కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్‌గా చిట్టీలు నిర్వహిస్తున్నారు.



2వ పేజీలో...

## నిబంధనల ప్రకారం అధికారులు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో టీం వర్క్‌గా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి

కరీంనగర్ ప్రభాతవార్త: రానున్న సాధారణ ఎన్నికల కొరకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి విజయయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిపి, ఆర్ఓ, నోడల్ అధికారులతో కలిసి రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహించాల్సిన విధులు, ఏవిధంగా వ్యవహరించాలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులకు దిశానిర్దేశనం చేశారు.

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఈవిఎం గోడౌన్‌ను శనివారం త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం దగ్గర గల ఈవిఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు.



2 లో..

## శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు



16లో...




# దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ చర్యలు





మొదటి పేజి తురువాయి..

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండలంలోని చింతకుంటలో రూ.8కోట్లతో, ఎకరన్నర స్థలంలో విశాలంగా నిర్మించి అంబేదన్కర్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. కరీంనగర్‌లో నిర్మించిన అంబేద్కర్ భవనం గొప్ప క్షేత్రంగా మారి, దళితులకు అండగా నిలువాలని ఆకాంక్షించారు. దళిత బిడ్డలు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అమ్జద్ అలీ, కోఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, 56వ డివిజన్ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్‌రావు, దళిత సంఘం నేతలు సుద్దాల లక్ష్మణ్, గోస్కి శంకర్, సముద్రాల అజయ్, బోయినిపల్లి చంద్రయ్య, గసికంటి కుమార్, సోమారపు సతీష్ కుమార్, వద్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో మోసాలు

మొదటి పేజి తురువాయి..





అంతేకాకుండా రిజిస్టర్ చిట్ ఫండ్‌లు,ప్రైవేట్ చిట్టిలు పుట్టగొడుగులను తలపిస్తున్నాయి.వీరు వందల నుంచి వేలు లక్షల రూపాయల మేర పలువురు నుంచి వసూలు చేసాక వారికి తిరిగి డబ్బులు ఇవ్వకుండా రాత్రికి రాత్రి జారుకుంటున్నారు.ప్రైవేట్,రిజిస్టర్ చిట్స్ చేసే వారు డబ్బులు వసూలు చేసాక డబ్బులు ఇవ్వాల్సిన సమయంలో చేతులెత్తేసి ఇండ్లకి తాళం వేసి పరారు అవుతున్నారు.దీనితో చిట్టిలు కట్టిన బాధితులు ఆందోళన చెందుతున్నారు.మోసం చేసిన వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నమ్మకాన్ని పోగొట్టుకుంటున్న చిట్టి-సంస్థల యజమానులు... కొన్ని చిట్‌ఫండ్ సంస్థలు రీకరింగ్,ఫిక్స్డ్ డిపాజిట్లు పేరుతో భూదందాలు చేస్తూ వారికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా నమ్మించి మోసం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.మోసం జరిగాక నిండా ముంచేస్తున్నారని ఆలోచిస్తున్నారు.మరికొందరు మేము రిజిస్టర్ చిట్టిలలో డబ్బులు కడితే ఎక్కడికి పోవని ధీమాతో కట్టితే వాళ్లు కూడా మోసం చేస్తున్నారు అని వాపోతున్నారు.ఈ చిట్టి డబ్బులు రూపాయి రూపాయి దాసుకొని పిల్లల భవిష్యత్తుకు,పిల్లల పెళ్లీల కొరకు వారిని నమ్మి దాసుకుంటే చిట్టిలు వేసి తాము దారుణంగా మోసపోతున్నామని కన్నీరు మున్నీరు అవుతున్నారు.చిట్టిల గడువు తీరిపోయి సంవత్సరాలు అవుతున్న రేపు మాపు అంటూ ఇవ్వకుండా తమను మభ్యపెడుతున్నారని విలపిస్తున్నారు.గట్టిగా నిలదీస్తే తమను వేధిస్తున్నారని వారి యొక్క సాఫ్ట్ చేత తమపైననే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నారని బాధితులు తెలుపుతున్నారు.కొన్ని రిజిస్టర్ చిట్టిలు,కంపెనీలు ఎవరైనా డబ్బులు కట్టకపోతే ఫెనాల్టీలు వేసి మరి డబ్బులు తీసుకుంటున్నారు.లేకపోతే చిట్టి క్యాన్సల్ చేసి లీగల్ నోటీసులు పంపి కట్టిన వారికి డబ్బులు కూడా ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు.ఖచ్చింతంగా అడిగితే ఏజెంట్ కమీషన్ ఇతరత్రా సాకులు చూపించి కట్టిన డబ్బుల కంటే అసలుకు తక్కువ ఇస్తూ మోసం చేస్తున్నారు.రిజిస్టర్ చిట్టిఫండ్స్ వారు లీగల్‌గా డబ్బులు వసూలు చేస్తున్నారు.కొన్ని రిజిస్టర్ చిట్టి సంస్థలు వారికి రావాల్సిన డబ్బులను లీగల్ సెల్ ద్వారా వసూలు చేసుకుంటున్నారు.కానీ వీళ్లు ఇవ్వాల్సిన చిట్టిగ్రూప్‌ల గడువు అయిపోయిన చిట్టిల రూపాయలను సంవత్సరాలు దాటినా ఇవ్వకుండా పోస్టడ్ డేట్‌చెక్‌లు వేసి ఇస్తున్నారు.చెక్కులు తీసుకున్నవారు బ్యాంక్‌లోకి వెళ్లి డిపాజిట్ చేసినప్పుడు వారు ఇట్టి ఖాతాలలో డబ్బులు వెయ్యక చాలా రోజులు అవుతున్నాయని బ్యాంక్ వారు చెబుతున్నారు.ఇది ఏంటని అడిగితే చిట్టిఫండ్ యజమానులు బెదిరింపులకు పాల్పడుతున్నారు.కొందరు ఇచ్చిన చెక్‌లను గడువు తీరడంతో దిక్కు తోచక కోర్టులో కేస్‌లు వేస్తున్నారు.ఇలాంటి చిట్టిల మోసాలు వలన మోసపోయిన వారు చిట్‌ఫండ్ రిజిస్టర్ ఆఫీస్‌లో కంప్లేంట్ కూడా చేస్తున్నారు.అక్కడ వారు చెపుతుంది ఏమి అంటే వాళ్లు లీగల్‌గా నడపడం లేదు,మేము అప్రూవల్ ఇవ్వలేదు అని సమాధానం చెపుతున్నారు.ఇట్టి రిజిస్టర్ చిట్‌ఫండ్‌లు ,ప్రైవేట్ చిట్టి యజమానిపై సంబందిత ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టిమోసాలు జరగకుండా చూడాలని బాధితులు కోరుతున్నారు.

# నిబంధనల ప్రకారం అధికారులు ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా ఎంసీసీ, సీ విజిల్, ఎంసీఎంసీ నిధుల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలై తిరిగి ముగిసి పోయే వరకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాత్రమే వ్యవహరించవలసి ఉంటుందని, ప్రతి అంశం, ఎన్నికల మార్గనిర్దేశాలను గురించి క్షుణ్ణంగా చదివ,ఇ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచారాలు, పెయిడ్ న్యూస్, ఖర్చులు, వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాల్సి ఉంటుందని తెలిపారు. సందేహాలను ఆర్వో బుక్‌ను చదివి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఏ రోజుకారోజు నివేదికలను పంపించాలని సూచించారు.





అనంతరం సిపి సుబ్బారాయుడు మాట్లాడుతూ.. జిల్లాలో 5 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షించాల్సి ఉంటుందని, పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా సమన్వయం కావాలన్నారు. అదేవిధంగా ఎక్కడ అక్రమంగా మద్యం, నగదు తరలించకుండా చర్యేలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో డ్రగ్స్, గాంజ అనే వాటిని సమూలంగా నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, డిఎఫ్ఓ బాలమణి, డీపీఓ వీరబుచ్చయ్య, సిపిఓ కొమరయ్య, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్‌కుమార్, ఆర్డిఓ కే.మహేశ్వర్, ఇతర ఏసీపీలు ప్రతాప్, కరుణాకర్‌రావు, పోలీస్ అధికారులు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి ఈశ్వర్ పర్యటన

**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని సుద్దపల్లి, వెంగళాయిపేట, ఎల్లాపూర్, నర్సింహునిపేట గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించుటకై రాష్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరవుతారని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న కోరారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజి తురువాయి..



ముందుగా గోడైన్ సీల్‌ను పరిశీలించి, రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి ఈవిఎం, వివి ప్యాట్లు ఉన్న గదిలోపల పరిశీలన చేసి, తిరిగి సీల్ వేయించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశ్రుభంగా ఉంచాలని, అనుమతి లేనిది ఎవ్వరినీ లోపలికి అనుమతించరాదని అధికారులను, సెక్యూరిటీ గార్డులకు తెలిపారు. ఈ సందర్భంగా సిసి కెమరాల గదిలోకి వెళ్లి కెమరాల పని తీరును పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బండి ప్రకాష్, పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, టెక్నికల్ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రాజెక్ట్ మెనేజర్స్‌కి పేస్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలి




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రాజెక్ట్ మెనేజర్స్‌కి పేస్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ పంచాయతీ ఆపరేటర్లు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో అమరవీరుల స్థూపం వద్ద శనివారం ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, పేస్కేలు అమలు చేయాలని నినాదాలు చేస్తూ ఈ పంచాయతీ ఆపరేటర్లు డిమాండ్ చేస్తూ స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట ఈ పంచాయతీ ఆపరేటర్లు శాంతి యుత సమ్మె శనివారం కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న విధంగా అన్ని వసతులను తమకు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్ట్ మెనేజర్ రజాక్, జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, కమార్, సతీష్, శ్రీనివాస్, సరిత, నిర్మల, నూతన, చంద్రశేకర్, కుమార్, ప్రశాంత్, గంగాధర్, మిగతా కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకునికి సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త:** ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ పలితాలలో ఎఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించిన చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జాగిరి ప్రశాంత్ గౌడ్‌ను జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ అతను చదివింది ఇంటర్మీడియట్ మాత్రమేనని, కలలు కన్నా చదువును వదిలి 6ఏళ్లు గల్ఫ్ దేశంలోనే ఉఆన్న అనుకున్నది సాధించాలి అనే కసి, పట్టుదల ముందు ఏ పరిస్థితులు నినున్న అడ్డుకోలేవని నిరూపిస్తూ ఈ రోజు విజేతగా నిలిచిన వారిలో జాగిరి ప్రశాంత్ ప్రస్థానం ఎంతో మందికి నిద్రలేపే గుణపాఠం అని, తను కన్న కలలను సాధించి, మరింత ఉన్నత శిబిరాలకు ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షులు సంపునూరి మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు దశరథం గౌడ్, తిరుపతి గౌడ్, దేవాగౌడ్, సాగర్, చంద్రయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులున్నారు.



# రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చిన దేవుడు కేసీఆర్

**-ఎమ్మెల్యే రసమయి,జివిఆర్**
**-దేవంపల్లి, ముంజంపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

మానకొండూర్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చిన దేవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయనను ఎల్లాకాలం ప్రజలు గుర్తుంచుకోవాలని రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మానకొండూర్ మండల పరిధిలోని ముంజంపల్లి, దేవంపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా ఛైర్మన్ జివి.రామకృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ముందుగా దేవంపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టారు. అలాగే ముంజంపల్లి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలు ఆవిష్కరించి, ఓపెన్ జిమ్ సెంటర్, బతుకమ్మతల్లి విగ్రహం, యాదవసంఘం, మహిళసంఘం, సీసీ రోడ్లు, రజకసంఘం, మల్లేశ్వరస్వామి దేవాలయం, గౌడసంఘ భవనం, పద్మశాలిసంఘ భవనం, విశ్వబ్రాహ్మణ సంఘాల భవన నిర్మాణాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేపట్టారు. గ్రామానికి విచ్చేసిన వారికి ముంజంపల్లి గ్రామస్తులకు మహిళలు, బతుకమ్మలు, కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ బ్రహ్మరథం పడుతూ ఘనస్వాగతం పలికి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఏర్పటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మండలంలో మొదటిసారిగా ముంజంపల్లి గ్రామానికి వచ్చానని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ముంజంపల్లి గ్రామంలో 90శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లెలను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, వారికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా సంక్షేమపథకాలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇన్నేళ్లు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో రాజకీయ లబ్దికోసం ఆరాటపడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరొక్కసారి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రతిపల్లె ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ప్రజల సంక్షేమంకోసం పాటుపడే బిఆర్ఎస్ పార్టీకే ప్రజల మద్దతు పలకాలని కోరారు. మేమంతా మీవెంట అంటూ ముంజంపల్లి ప్రజలు రసమయిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాల్లపల్లి శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు రామంచ గోపాల్‌రెడ్డి, మాధవరం రమాసంజీవరావు, ఎంపీటీసీ జానకి, రోడ్డ పృథ్వీరాజ్, పార్నంది కిషన్, పిట్టల మధు, శ్యాంసోన్, గుర్రం కిరణ్, దండబోయిన శేఖర్, రఘు, బాలంకి మల్లేశం, కైరి రజితతిరుపతిగౌడ్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు, మహిళలు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# " గుడుంబా కుండ " పెట్టిన వీర నాయక్

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్నారనే పక్క సమాచారం రావడంతో హుటా హుటిగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గుడుంబా విక్రయిస్తున్న మాడ రాజిరెడ్డిని అదుపులోకి తీసుకున్నామని సైదాపూర్ ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. శనివారం సైదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నల్లోని తండా, రాయికల్ తండా, ఘణపూర్ తండాలోని ఎవరైనా నాటు సారా కాస్తే వారిపై పిడి అక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడనున్న నేపథ్యంలో మండలంలో ఎక్కడైనా గుడుంబా తయారు చేసిన, విక్రయిస్తున్నట్లు సమాచారం వచ్చిన దాడులు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సృష్టం చేశారు. బెల్టు షాపులు నిర్వహణ పైన కూడా నిఘా పెంచుతున్నట్లు స్పష్టం చేశారు.



మండలంలోని నల్లోని తండాకు చెందిన వీరా నాయక్ అనే వ్యక్తి గుడుంబా తయారు చేసి రాజిరెడ్డికి హోల్‌సేల్ ధరకు ఇస్తున్నాడని అందజేస్తున్నందున వీరిద్దరిపై కేసు నమోదు చేశామని అన్నారు. రాజిరెడ్డి వద్ద ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ కార్టీ వస్తేనే నిరుపేదల కష్టాలు తీరుతాయి

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

చెరువు మట్టి ఇసుకను దోచుకుంటున్న ఎమ్మెల్యేను వచ్చే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జఫర్‌ఖాన్‌పేట గ్రామంలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ గడపగడప కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు హారతులు ఇచ్చి ఆశీర్వదించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని,తెలంగాణ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మీ పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ప్రతి మహిళకు రూ.2500 నగదు,రూ.500లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలం దరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లులేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ల నిర్మాణం చేపడతామని అన్నారు.



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు కౌలు రైతులకు ఎకరాకు 15,000 రూపాయలు అందిస్తామన్నారు. వ్యవసాయ కూలీలకు 12, 000 వరి పంట బోనస్ క్వింటాలుకు 500 రూపాయలు చెల్లిస్తామని,యువ వికాస పథకం ద్వారా విద్యార్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామన్నారు. అమలు కాని హామీలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని వారు మండిపడ్డారు. చెరువు మట్టి,ఇసుక,వడ్ల దోపిడీకి పాల్పడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపగోని సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేనా సదయ్య,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,ఎండి మునీర్,యాదగిరి శ్రీనివాస్,ఎండి సజ్జు,ఎండి ఖలీముద్దీన్,బంగారు రమేష్,పులి ఇంద్రకరణ్‌రెడ్డి, తొలిసేంద్రారెడ్డి, మాదాసి సతీష్,మెడి అశోక్,సొన్నాయి వెంకటేశ్వ,కాల్వ వేమరెడ్డి,ఉమ్మయ్య, రణవేన శ్రీనివాస్,కొత్తూరు మొండయ్య,పోటయ్యాల మొండయ్య, మహిళలు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మల్కపేట రిజర్వాయర్‌లో కార్మికుడు మృతి

**-పంపుహౌజ్‌కు కలర్‌లు వేస్తుండగా ప్రమాదం**
**-మృతుడు హైదరాబాద్ వాసి**
**-కేసు నమోదు చేసుకున్న పోలీసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని రిజర్వాయర్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి చెందాడు. త్వరలోనే మల్కపేట రిజర్వాయర్ ప్రారంభానికి ముస్తాబు చేస్తున్న సమయంలో పంపుహౌజ్‌కు కలరు వేస్తుండగా కుమ్మగిరి శ్రీనివాస్(27)అనే వలస కార్మికుడు ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. మృతుడు హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాస్ తండ్రి చనిపోవడంతో కుటుంబ పోషణ బాధ్యత తీసుకున్నాడు. కూలీ పనుల్లో భాగంగా మల్కపేటకు వచ్చిన శ్రీనివాస్ పంపు హౌజ్ ఎత్తులో కలర్‌లు వేస్తుండగా జారి కిందపడడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మామిడిపల్లిలో యువకుడి ఆత్మహత్య

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కులేరు శ్రీనివాస్(22)అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కులేరు జ్యోతి-దేవయ్యల కొడుకు శ్రీనివాస్, గత కొద్ది రోజులుగా తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నాడని అన్నారు. శ్రీనివాస్ పదోతరగతి వరకు చదువుకొని గ్రామంలోనే కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడని అన్నారు. కుటుంబ కలహాలతో దూరంగా ఉంటున్న శ్రీనివాస్ ఒంటరి తనాన్ని భరించలేక, మానసికంగా కృంగిపోయాడని,శనివారం తెల్లవారు జామును చెట్టుకు తాడుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వివరించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**- చందుర్తిలో విషాదం**

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన అసనివర్తి దినాకర్ (35) అనే యువకుడు శనివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దినాకర్ గ్రామంలో వ్యవసాయ చేస్తూ దీనికి తోడుగా రేషన్ దుకాణంలో పని చేస్తున్నాడు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బియ్యం పంపిణీ చేసి, ఇంటికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. దినాకర్‌కు గ్రామంలో ఎకరం వ్యవసాయ భూమి ఉండగా, భూ పంపకంలో సోదరితో వివాదం జరగడంతో ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లడంతోపాటు అనారోగ్యం సమస్యతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. దినాకర్ భార్య సౌందర్యయ్య గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తుంది. పాఠశాల ముగిసిన తరువాత సాయంత్రం నాలుగు గంటలకు ఇంటికి రాగా, తలుపులు వేసి ఉండటంతో ఫోన్ తీయకపోవడంతో ఇంటి పక్క వారి సహాయంతో తలుపులు పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా, అప్పటికే దినాకర్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి సునంద, భార్య సౌందర్య ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మృతితో చందుర్తిలో విషాదం నెలకొంది.

## మహిళ టీచర్ ను లైంగిక వేధింపులకు గురి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**- ఎస్ఐ శ్రీధర్**

ఓదెల, ప్రభాత వార్త:

మహిళ ఎస్‌జిటి టీచర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ కొలనూర్ లో విధులు నిర్వహిస్తున్నారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న తోటరాజు తండ్రి రాయలింగు (38) అను వ్యక్తి లైంగిక వేధింపులు చేస్తూ కులం పేరుతో తిట్టినాడని ఫిర్యాదు మేరకు లైంగిక వేధింపుల చట్టం, ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్ఐ ఎన్. శ్రీధర్ తెలిపారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఆందోళన

- అనర్హులకు కేటాయించారని గగ్గోలు
- ఖాళీ ఉన్న ఇండ్లలోకి వెళ్లిన లబ్ధిదారులు
- ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అనర్హులకు ఇండ్లు కేటాయించడపై డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద లబ్ధిదారులు ఆందోళన వ్యక్తంచేశారు. అనర్హులకు ఇండ్లు కేటాయించారని అధికారులు, నాయకుల తీరుపై గగ్గోలు పెట్టారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలోకి పలువురు లబ్ధిదారులు వెళ్లారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి లబ్ధిదారులను ఖాళీ చేయించే ప్రయత్నం చేయగా పలువురు లబ్ధిదారులు ఇదేమి న్యాయం అంటూ మండిపడ్డారు. ముందుగా ఎంపిక చేసిన జాబితాలోని అర్హులను తొలగించి, అనర్హులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. ఒక కుటుంబానికి చెందిన వారికి రెండు ఇండ్లు కేటాయించారని లబ్ధిదారులు తుర్వారాపట్టారు. బీసీ కాలనీలో 168 ఇండ్లకు గాను 130 మంది లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించారు. కేటాయించగా మిగిలిన 30 ఇండ్లలోకి లబ్ధిదారులు వచ్చి చేరడంతో గొడువ మొదలయింది. మొదటి విడతలో అనర్హులకు కేటాయించారని, పది రోజుల్లో రెండు సార్లు రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అర్హులకు న్యాయం చేస్తామన్న అధికారులు ఇప్పటీవరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేశారు. మొదటి విడతలో ఇండ్లున్న వారికి మళ్లీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఏలా కేటాయించారని ప్రశ్నించారు. అర్హులకు ఇండ్లు కేటాయించాలని డిమాండ్



చేశారు. ఇంళ్లు రాలేదని ఆవేధనతో కట్ట శ్రీను అనే వ్యక్తి వాటర్ టాంక్ ఎక్కి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. అక్కడున్న వారు ట్యాంక్ నుండి దింపి అతన్ని శాంతింప చేశారు. పది రోజులుగా మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అన్యాయంపై పలువురు లబ్ధిదారులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన అధికారుల నుండి ఏలాంటి సానుకూల స్పందన రాకపోవడం విచారకరమని పలువురు లబ్ధిదారులు బాహటంగా ఆరోపిస్తున్నారు.

## బస్ షెల్టర్‌లో తలదాచుకున్న తల్లి కొడుకులను డే కేర్ సెంటర్‌కు తరలింపు

**మానవత్వాన్ని చాటుకున్న ఎస్సై, ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అనాధలయి బస్‌షెల్టర్‌లో తలదాచుకున్న తల్లికొడుకులను డే కేర్ సెంటర్‌కు తరలించి ఎస్సై, ఎంపీటీసీ తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి బస్‌షెల్టర్‌లో తలదాచుకున్న తల్లికొడుకులను శనివారం స్దానిక ఎస్సై మహేష్, ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్‌లు ఎల్లారెడ్డిపేటలోని డే కేర్ సెంటర్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వేదాంతం పద్మావతికి 99 సంవత్సరాలు. ఈమేకు కుమారుడు గోపాలచారి, నల్గురు కూతుళ్లు ఉన్నారు. కుమారుడు పురోహితుడు కాగ శక్తి పీఠాలలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తువచ్చారు. తన తల్లి పద్మావతిని అక్క సరిగా చూడడంలేదని తెలుసుకుని తల్లి ఉన్న వద్దకు చేరుకుని, తల్లిని తీసుకుని అక్కడి నుండి స్వగ్రామం కొత్తపల్లికి వచ్చారు. వారు ఉన్న ఇళ్లు కూలిపోయి, నిలువ నీడలేకపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియక, కొత్తపల్లి ఎల్లమ్మ గుడివద్దనున్న బస్‌షెల్టర్‌లో నెల రోజులు పాటు తలదాచుకున్నారు. వచ్చిపోయే వారి వద్ద డబ్బులు అడుక్కుని హోటల్ ద్వారా భోజనం తెచ్చి ఇరువురు తినేవారు. ఇట్టి సంఘటన ఇదే గ్రామానికి చెందిన పోస్ట్‌మెన్ రాజనర్సు సోషల్ మీడియాలో పోస్టు చేయగా విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట ఎంపీటీసీ బాలరాజు యాదవ్ ఎల్లారెడ్డిపేటలోని డే కేర్ సెంటర్ నిర్వాహకురాలు మమతతో మాట్లాడి స్దానిక ఎస్సై మహేష్‌కు సమాచారమందించారు. వారిరువురు కలిసి బస్‌షెల్టర్‌లో తలదా



చుకుంటున్న తల్తికొడుకులను డే కేర్ సెంటర్‌కు తరలించారు. మానవత్వ దృక్పధంతో స్పందించిన ఎంపీటీసీ బాలరాజు యాదవ్‌ను ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి అభినందించారు. డే కేర్ సెంటర్‌కు వెళ్లి తల్లికొడుకులను పరామర్శించి వారి కుటుంబ వివరాలను సీఐ అడిగి తెలుసుకున్నారు. సీఐ వెంట గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట ఎస్సైలు మహేష్, రమాకాంత్‌లు పాల్గొన్నారు.

## మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా యాదుల్లా

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మహ్మద్ యాదుల్లా శనివారం నియమితులయ్యారు. జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికలలో ముస్లీం, మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ చేరువయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఎన్నికకు కృషి చేసిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్, పాపగారి రాజుగౌడ్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని 26వ మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఆడప డుచులకు బతుకమ్మ కానుకగా చీరలు అందిస్తున్నారన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, తమ ఆధార్ కార్డుతో వెళ్లి మహిళలంతా చీరలను తీసుకోవాలని సూచించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## హరీష్‌రావు ప్రారంభించిన మొండిగోడల ఆస్పత్రిలో చర్చకు కూర్చుందామా

**- జువ్వాడి**

కోరుట్ల, ప్రభాతవార్త



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏరోజైనా తేది నిర్ణయిస్తే తాము ఆ రోజు చర్చలకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అ న్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో పూర్తిగా నిర్మించకుండానే ప్రారం భించినటువంటి ఆస ్పత్రి భవనంలో కూర్చుం దామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేసిన టువంటి అభివృద్ధి, కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి రత్నాకర్‌రావు చేసిన అభివృద్ధిపై ప్రస్తుత ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు చేసిన అవినీతిపై, అభివృద్ధిపై చర్చకు సిద్దమన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఇకనైనా అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని, ప్రజలను మోసం చేయడం సరికాదని హితవు పలికారు. రాబోయే శాసన సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని ప్రజలు ఓడిస్తారన్నారు.

## రాష్ట్ర స్థాయి రాఖీ శ్రావణమాసం ఛాలెంజ్ అవార్డు

కోరుట్ల, ప్రభాతవార్త

టీఎస్ ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి రాఖీ శ్రావణమాసం ఛాలెంజ్ అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా ఈడీ వినోద్‌కుమార్, ఆర్‌ఎం సుచరిత ఆధ్వర్యంలో రాఖీ, శ్రావణమాసం ఛాలెంజ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఇట్టి అవార్డు రావడానికి కండక్టర్‌లు, డ్రైవర్స్, మెకానిక్‌లు, సూపర్‌వైజర్‌ల పాత్ర ఎంతో ఉందని, వీరందరి స్పూర్తిని కొనసాగిస్తూ కోరుట్ల డిపోను లాభాల బాటలో ముందు ఉంచాలని కోరారు.

# కోరుట్ల వార్త



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని మాదాపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను జడ్పిటీసీ దారిశెట్టి లావణ్య,సర్పంచ్ దారిశెట్టి రాజేష్‌లు పంపిణి చేశారు.తెలంగాణ ప్రభుత్వం పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ గడ్డం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో మిస్టర్ తెలంగాణ ఓపెన్ బాడి బిల్డింగ్ చాంపియన్ పోటీలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలో శనివారం మిస్టర్ తెలంగాణ ఓపెన్ బాడి బిల్డింగ్ చాంపీయన్ పోటీలను పురుషులు,మహిళా విభాగాల్లో నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ డా. గండ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బారాయుడు హాజరై జ్యోతీ ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్ధులకు మెంటల్,ఫిజికల్ ఫిట్ నెస్ కు ఎంతగానో ఉపయోగపడు తాయని,పోటీలపై అవగాహన కలుగుతుందని,విద్యార్ధులకు మానసికంగా కాకుండా శరీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటేనే అన్నిరంగాల్లో రాణించ వచ్చని పేర్కొన్నారు.ఈ పోటీల్లో సుమారుగా వందమంది పాల్గొన్నట్లు పి.డీ దామోదర్ తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలల జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు వి.వినోద్,ప్రకాష్ రెడ్డి,ప్రిన్సిపాల్ సి.హెచ్ శ్రీనివాస్, నిర్వహకులు డా.గులాబ్ సింగ్, చౌహాన్ కళాశాల పిడి ఎస్ దామోదర్ ,తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అద్యక్షులు బెన్నీ ఫ్రాన్సీస్,యం.ఏ సలీం తదితులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఒక్కరి రిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని పసుపునూరి మహేష్‌కు చెందిన సాయి మణిచందన కిరాణ షాప్‌లో దొంగతనానికి పాల్పడిన మండల కేంద్రానికి చెందిన బంగ్ల నరేష్‌గౌడ్‌పై కేసు నమోదుచేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. అర్ధరాత్రి నరేష్‌గౌడ్ కిరాణషాప్ తలుపు పగలకొట్టి షాప్‌లోని నగదు, సిగరెట్లు దొంగలించినట్లు తెలిపారు. విచారణ అనంతరం నరేష్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మండం పరిధిలోని లింగన్నపేట గ్రామానికి చెందిన ఒక మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఇదే గ్రామానికి చెందిన అల్లెపు బాలనర్సుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# మహిళల పక్షపాతి సిఎం కెసిఆర్

**ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళల పక్షపాతి సిఎం కెసిఆర్ అని, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామ పల్లె దావఖాన వద్ద నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జగిత్యాల జిల్లా,ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్ట మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను సర్టిఫికేట్‌లను పంపిణీచేసిన ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. అనంతరం ధరూర్ గ్రామానికి చెందిన అంతడుపుల సంజీవ్ కుమారుడు మారుతి ఇటీవల ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో ఉద్యోగం సాధించగా వారిని అభినందించి, జాతీయ స్థాయిలో ఎన్కాస్‌లో ధరూర్ పల్లె దవాఖానకు అవార్డు కాగా వైద్యులు సభిస్తా, వారి సిబ్బందిని సన్మానించి అభినందించిన ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల కోసం అనేక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌లు ఏర్పాటు, మహిళా సంఘాలకు లాభదాయకమన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రైతులు విదేశాలకు వలస వెళ్లిన దుస్థితి. దళితుల జీవన విధానంలో మార్పు కోసం దళిత బంధు, దళిత యువకులు, న్యాక్‌లో శిక్షణ పొంది వృత్తి నైపుణ్యం నేర్చుకొని దళితబంధును ఉపయోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు, సర్పంచ్ ప్రభాకర్, ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, ఉపసర్పంచ్ మహేష్, న్యాక్ ఎడి రమేష్, ఎంపిడివో శైలజారాణి, ఎంపివో సలీం, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో పలు గ్రామాల్లో శనివారం అభివృద్ధి పనులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం పెంబట్ల గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనానికి జ చేసి, 1 కోటి 30 లక్షలతో పెంబట్ల నుండి రంగపేట పెద్దమ్మ టెంపుల్ వరకు బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పోచంపేట గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం భూమిపూజ చేశారు. రంగపేట నుండి ఆలూరు వయా బతుకమ్మకుంట రూ.56 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, రూ.10 లక్షలతో సిసిరోడ్డు, రూ.3 లక్షలతో రామాలయం, నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాగునూరు గ్రామంలో రూ.10 లక్షలతో వేసిన సిసి రోడ్డు ప్రారంభించారు. రూ.20 లక్షలతో లచ్చ నాయక్ తండా, రూ.20 లక్షలతో మ్యాదారం తండా గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోల జమునశ్రీనివాస్, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సురేందర్, సర్పంచ్‌లు పల్లికొండ రవి, రాజన్న, రమణరావు, వెంకటేష్, జమున, శ్రీలతశ్రీనివాస్, అరుణ్, ఎంపిటిసిలు లావణ్యగంగాధర్, విమల సుధాకర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌గౌడ్, యూత్ అధ్యక్షులు మదన్, సర్పంచులు, నాయకులు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో చెప్యాల గ్రామంలో శనివారం బతుకమ్మ చీరల పంపిణీ ప్రభుత్వం ప్రతి ఏటా విధంగానే ఈ సంవత్సరం కూడా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టికార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాజకిషన్, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సిఏలు మంజుల, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగవత సప్తాహ పారాయణం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తాటిపల్లి సురభి గోశాలలో గత సోమవారం ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం, శనివారం ఆరవ రోజుకు చేరింది. పారాయణ మహా యజ్ఞం, ఆదివారం అన్నదానంతో, ముగుస్తుందని, నిర్వాహకులు వూటూరి అశోక్‌బాబు, రమాదేవి దంపతులు తెలిపారు. ఇంత చక్కటి భాగవత సప్తాహం, పారాయణం గోశాలలో చేసే అదృష్టం మాకు లభించడం నిజంగా మా అదృష్టంగా భావిస్తున్నామని, పలువురు కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో గోశాల నిర్వాహకులు కమలాకర్‌రావు, జలేంధర్‌రావు, అశోక్ రావు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ అసోసియేషన్ అధ్యక్షులుగా మల్లారెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ జగిత్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా జాబితాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డిని నియామకం చేయడమైనదని జగిత్యాల జిల్లో అధ్యక్షులు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మల్లారెడ్డి తెలిపారు.

## సంఘ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 9వ వార్డు ధరూర్ క్యాంపులో రూ.10 లక్షల నిధులతో విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ కుల సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ వొద్ది శ్రీలతరామ్మోహన్‌రావు, విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు టివి సత్యం, కౌన్సిలర్‌లు, పట్టణ యూత్ అధ్యక్షులు క్త్రోజ్ గిరి, నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తపస్ జిల్లా ఉపాధ్యాక్ష పదవికి మల్లారెడ్డి రాజీనామా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తపస్ జిల్లా ఉపాధ్యాక్షులు కన్నవేని మల్లారెడ్డి పిఆర్టీయుటిఎస్ సంఘం రాష్ట్రంలో, జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం చేపడుతున్న పనితీరుకు మెచ్చి, తపస్ జిల్లా ఉపాధ్యాక్ష పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి సమక్షంలో పిఆర్టీయు సంఘం సభ్యత్వం తీసుకున్నారు. కన్నవేని మల్లారెడ్డి పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా నియామకం పత్రం అందజేశారు.

## కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల అంతర్గాం గ్రామ ఎస్సీ కాలనీలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ జగిత్యాల జిల్లా, ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 16 మంది మహిళలకు కుట్టు మిషన్‌లను, సర్టిఫికేట్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రాధరవీంధర్‌రెడ్డి, సర్పంచ్‌లు నారాయణ, రాజమణిగంగాధర్, ఎంపిటిసి శ్రీనివాస్, ఎఎంసి వైస్‌చైర్మన్ అసిఫ్, ఉపసర్పంచ్ నోముల శేఖర్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి సురేష్, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించిన సర్పంచ్ గెల్లు శేఖర్

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపెల్లి గ్రామానికి చెందిన ఇరువురు ప్రభుత్వ కొలువులు సాధించారు. వారిని రాజారాంపెల్లి గ్రామ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్ శనివారం సన్మానించారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన చిటిమల్ల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ అబ్కారి శాఖలో కానిస్టేబుల్‌గా ఆడెపు మనోజ్‌లు ఉద్యోగాలు సాధించినందుకు శనివారం ఉద్యోగం సాధించిన వారిని వారి తల్లిదండ్రులను సర్పంచ్ అనారోగ్యం కారణంగా ఆయన ఇంటివద్దనే సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టిమల్ల సత్తెమ్మ, ఆడెపు తిరుపతి, బిఆర్ఎస్‌పార్టీ రాజారాంపెల్లి గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ మ్యాకల సంతోష్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం అధికార ప్రతినిధి గాజుల విజయ్‌గౌడ్, కళ్యానం లక్ష్మణ్, బొంగాని వేణు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో నిర్మించిన కళ్యాణ మండపంను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ప్రారంభించారు. కాగా ఇట్టి కళ్యాణ మండపంను రూ.17లక్షల నిధులతో నిర్మాణం చేపట్టారు. అనంతరం గృహలక్ష్మి లబ్దిదారులకు ఎమ్మెల్యే ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో అన్ని కుల సంఘాల భవనాలకు, కమ్యూనిటి హాల్‌ల నిర్మాణాలకు, ఇతర నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామాలాభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వాల పాలనలో లేని అభివృద్ధిని సిఎం కెసిఆర్ త్వరితగతిన చేపట్టి పూర్తి చేశారాని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు సిఎం కెసిఆర్ అండగా నిలిచారాని రాబోయే ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ అధిక మెజార్టితో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండలాధ్యక్షుడు పొనకంటి వెంకట్, సర్పంచ్‌లు లింగంపల్లి గంగాధర్, దొంతుల శ్యామల తుకారాం, ఎంపిటిసి దెశెట్టి శాంతి జీవన్, నాయకులు నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్‌రావు, మామిడి సురేష్‌రెడ్డి, దొమకొండ చిన్నరాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి పెద్ద కొడుకు కెసిఆర్

### -మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ

మెట్‌పల్లి – ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సిఎం కెసిఆర్ పెద్ద కొడుకులా వ్యవహరిస్తున్నాడాని మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ తెలిపారు. శనివారం పట్టణంలోని 19వ వార్డులోని సూర్యోదయ హై స్కూల్ ఆవరణలో మున్సిపల్ చైర్‌పర్సన్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే 26వ వార్డులో చైర్‌పర్సన్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈమేరకు చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పాలనలో అన్ని మతాల పండుగలను సమానంగా జరుపుకుంటున్నామని అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటున్నారాని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కృషితో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కాగా మహిళలకు మున్సిపల్ అధికారులు, ఆర్పిలు చీరలను పంపిణీ చేస్తారాని తెలిపారు. వార్డుల రేషన్



దుకాణం నెంబర్ల ప్రకారం ఆయా వార్డులలో చీరలను పంపిణీ చేస్తారాని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని బతుకమ్మ చీరలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనాతి సత్యనారాయణ, రవీంధర్, విజయ్, గీత, లక్ష్మి, రాజేష్ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి కార్యదర్శిని సన్మానించిన మాజీ సింగిల్ విండో చైర్మెన్

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :

మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి పి.రమణ పదోన్నతిపై రాజన్న సిరిసిల్లా జిల్లా బోయిన్‌పల్లికి బదిలీపై వెళ్తున్న తరుణంలో ఆయనను మాజీ సింగిల్ విండో చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈమేరకు మహేంధర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యదర్శి పి.రమణ మార్కెట్ అభివృద్ధికి, రైతులకు, వ్యాపారస్థులకు, హమాలీ కార్మికులకు ఎనలేని సేవలు అందించారాని తెలిపారు. ఎటువంటి అటంకం కలగకుండా సేవలు అందించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు పురుషోత్తం,



సురేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు హామ్ సంఘ అధ్యక్షుడిగా శ్రీనివాస్

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



మెట్‌పల్లి మున్నూరు కాపు హామ్ సంఘం నూతన అధ్యక్షుడిగా ఉజగిరి శ్రీనివాస్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఎన్నికైన నూతన అధ్యక్షుడిని సంఘ సభ్యులు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈమేరకు ఉజగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ ను చూసి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓర్వలేక పోతుందని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కసబోజుల వెంకన్న అన్నారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాష, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. ఇమ్రాన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి ఎండి. పర్వేజ్, మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వాసాల సుధీర్, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి. సలీం, జమ్మికుంట పట్టణ మాజీ బిసి సెల్ అధ్యక్షులు యగ్గనిశ్రీనివాస్‌లతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్

జూలపల్లి,ప్రభాతవార్త :



బియ్యం పంపిణీ చేసిన బొద్దుల,ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామానికి చెందిన తీగల పోచమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబానికి సహాయం అందించాలని స్థానిక నాయకులు కెసిఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ని కోరగా వెంటనే స్పందించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి సహాయం అందించిన జూలపల్లి మండల ముద్దు బిడ్డ,బిసి యువ నాయకులు బొద్దుల లక్ష్మణ్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు,నాయకులు చిగురు రవీందర్‌రెడ్డి,తీగల వీరేశం,పిల్లి భూమయ్య,చిప్ప శ్రీకాంత్,మడ్డి శ్రీనివాస్,బొద్దుల కైలాసం,తీగల అంజయ్య,అశోక్,గంగయ్య,నరేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలపేటలో వైద్య శిబిరం ఏర్పాటు

జూలపల్లి,ప్రభాతవార్త :

ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వైద్య శిబిరం ఏర్పాటు,ఈ మేరకు శనివారం రోజున జూలపల్లి మండలంలోని చీమ లపేట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జూలపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.విషజ్వారాలు వ్యాప్తిస్తాయని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## నాగేపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని ప్రధాన కూడలీలో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ను రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్ కోరారు.ఇట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకున్న సర్పంచ్ ఓదెలు గ్రామపంచాయతీ నిధుల నుండి 50 వేల రూపాయల చెక్కును రామగిరి పోలీస్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్ కుమార్,బిఆర్ఎస్ నాయకులు శంకర్,ఆలయ కమిటి చైర్మన్ శ్రీనివాస్,కార్యదర్శి సంతోష్,నాయకులు కొండవేన ప్రభాకర్,నిమ్మల చంటి,వావిలాల రాజు,శేఖర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలతో నిర్మాణం, మరికొన్ని అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఆయా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి పనులను సిఎం కేసీఆర్ ధృఢ సంకల్పంతో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని, అదే విధంగా గ్రామస్థులు కోరిన విధంగా రానున్న మరికొన్ని రోజుల్లో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండేటి మధు యాదవ్, ఏఎంసి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ గ్యారవేణి నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్, పోలెపల్లి బుచ్చిరెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

మల్లాపూర్ – ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు నాయిని అంజాగౌడ్ ఇటీవల మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యనారాయణరెడ్డి, తోట సంతోష్, తదితరులున్నారు.

# పెంటాస్టిక్ జాబ్...గో హెడ్...

**డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తోన్న రత్నంపేట గ్రామ యువరైతు సత్యంకు కలెక్టర్ అభినందన**
**- క్షేత్ర సందర్శనకు రైతులకు తీసుకెళ్లాలని జిల్లా ఉద్యానవన అధికారికి ఆదేశం**

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 07, ప్రభాతవార్త

సంప్రదాయ పంటల స్థానంలో లాభదాయక పంట డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తూ ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్న యువ రైతు కొడగాని సత్యంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. పెంటాస్టిక్ జాబ్...గో హెడ్ అంటూ వెన్ను తట్టారు. శనివారం బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన కొడగాని సత్యం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్‌లను సమీకృత జిల్లా కార్యాలయంలో కలిశారు. తమ వ్యవసాయ క్షేత్రంలో పండించిన డ్రాగన్ ఫ్రూట్‌లను వారికి సత్యం అందించారు. ఇదే పంట వేయాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు, మార్కెటింగ్ తదితర అంశాలప గురించి జిల్లా కలెక్టర్ రైతు సత్యంను అడిగి తెలుసుకున్నారు. సాంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య పంటలను సాగుచేస్తే సాగును లాభాదాయకం చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో వరిసాగు స్థానంలో 2021 డిసెంబర్‌లో డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేశానని సత్యం జిల్లా కలెక్టర్‌కు తెలిపాడు. పంట ప్రారంబం నుంచి మొదటి పంట చేతికి వచ్చే వరకు పెట్టుబడి 8 ఎకరాలకు 70 లక్షల వరకు ఖర్చు అయినట్లు వివరించారు. ప్రభుత్వ సాయం హెక్టార్ సాగుకు లక్ష 30 వేల చొప్పున రెండు హెక్టార్‌లకు 2 లక్షల 60 వేల రూపాయలు అందాయని సత్యం చెప్పాడు. పంట సాగు చేసిన ఏడాదికిక శాంపిల్ ఫ్రూట్ వచ్చిందని, ఈ ఏడాది నుంచి కమర్షియల్‌గా విక్రయిస్తున్నట్లు సత్యం కలెక్టర్‌కు తెలిపారు. హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, గోదావరిఖని పట్టణాలకు ఫ్రూట్లు విక్రయిన్నట్లు చెప్పాడు. మొదట్లో కొన్ని బాలారిష్టాలు ఎదురరైన ఇప్పుడు దిగుబడి బాగుందన్నారు. మూడు సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడి పూర్తిగా తిరిగి వస్తుందని ఆ తరువాత నుంచి 20 సంవత్సరాల పాటు లాబాలు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్లో కిలోపండ్ల దర 100 నుంచి 170 వరకు హోల్‌సేల్‌గా తోట వద్ద విక్రయిస్తున్నట్లు



తెలిపారు. డిమాండ్ కూడ బాగుందని తెలిపారు. సాగులో మెలికలు పాటిస్తే ఆశించిన దిగుబడితో పాటు దీర్ఘకాలం సుస్థిర ఆదాయం చేసుకోవచ్చని తెలిపారు. శభాష్ అంటకూ రైతు సత్యంను అభినందించిన జిల్లా కలెక్టర్ మిగతా రైతులకు మీరు స్ఫూర్తిగా నిలుస్తున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో కూడ మరింత మందిని బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామానికి తీసుకెళ్ళి డ్రాగన్ ఫ్రూట్ పంటను సందర్శించాలన్నారు. రైతు సత్యం అనుభవాలను మిగతా రైతులకు తెలియజేయాలని సాధ్యమైనంత మంది ఎక్కువ రైతులు సంప్రదాయ పంటల స్థానంలో సాగు చేసేలా చైతన్యం చేయలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, పౌర సంబందాల అధికారి మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు

**-ఒపర్లపల్లిని అబివృద్ధి చేశా ఆశీర్వదించండి...**

ప్రభాత వార్త, తిమ్మాపూర్:



కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని, అభివృద్ధి చేశా ఆశీర్వదించండి అని తెలంగాణరాష్ట్ర సాంస్కృతి సారధి చైర్మన్ ,మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాల కిషన్ అన్నారు. మండలంలో పర్లపల్లి గ్రామంలో పర్యటించి నూతన గ్రామ పంచాయతీ భవనంతో పాటుగా పలు అబివృద్ధి పనులను ప్రారంబించారు. ఈ సందర్బంగా గ్రామంలో భారీ బైక్ ర్యాలీతో పాటుగా బతుకమ్మలు, కోలాటం, డప్పు చప్పుళ్లతో ,పూల వర్షం కురుపిస్తూ బ్రహ్మ రథం పట్టారు. అనంతరం సర్పంచ్ మాదాడి భారతీ దేవి ఆద్వర్యంలో ప్రగతి నివేదన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మిమోస పోవద్దని, పర్లపల్లి గ్రామాన్ని 30 కోట్లతో అభివృద్ధి చేశా అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో దేశంతో ఎక్కడ జరుగని అభివద్ధి ఒక్క తెలంగాణ రాష్ట్రంలో జరిగింద న్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. రైతులకు 24గంటలు ఉచిత కరెంట్, రైతు బందు, రైతు భీమా, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, గృహాలక్ష్మీ, బీసీ బందు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. రెండు వందల మంది లబ్దిదారులకు సర్పంచ్ భారతీ దేవితో కలిసి ఇళ్ల పట్టాలను అందించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మూడవ సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారిని ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వాదిం చాలని ప్రతి ఒక్కరిని వేడుకున్నారు., మేమంతా మీవెంటే అంటూ నినాదాలు చేస్తూ రసమయి గారికి తమ సంపూర్ణ మద్దతు పలికారు. హ్యాట్రీక్ ఎమ్మెల్యేగా గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాడి భారతీ దేవి, బిఆర్ఎస్ ఎల్పి కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజేష్, యంపీటీసీ సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అద్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావ రాజు తదితరులపాల్గొన్నారు.

# చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో ఘర్షణ

**డిఎఫ్ఓ తో వాగ్వాదానికి దిగిన ముదిరాజ్‌లు**

రామగిరి-ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం మత్స కారుల ఆర్థికాభివృద్ధి మెరుగు పడాలని ప్రతిఏటా మత్స కారులకు చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపడుతుంది. రామగిరి మండంలో 7 మత్స కారుల సంఘాలు 51 చెరువులు ఉండగా 4,29,114 చేపపిల్లలు పంచే కార్యక్రమం ఉందని డిఎఫ్ఓ భాస్కర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంలో భాగంగా రామగిరి మండలంలో శుక్రవారం నాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి, జెట్పీటీసీ ఆద్వర్యంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించే సమయంలో మత్స కారులకు, జిల్లా మత్స సంపద అధికారికి మద్య ఘర్షణ ఏర్పడింది. చేపపిల్లలు పంపిణీ చేసేటప్పుడు చేపలకు సంబంధించిన క్వాలిటీ, క్వాంటిటీ సరిగా లేదని డిఎఫ్ఓ ను మత్స కారులు నిల దీయగా మత్స సంపద అధికారి మీకు రావల్సిన చేపపిల్లలు సరిగ్గానే వచ్చాయి కిబట్టి మీరు తీసుకోని చేపపిల్లల పెంపకం కార్యక్రమాలు చూసుకోండి అని తెలిపారు. దీనికి మత్స కారులు మాత్రం ససేమిర అన్నారు. భావోద్వేగానికి గురైన మత్స కారులు ఈ చేపపిల్లలు మాకు వద్దు మీరే తీసుకువెళ్ళండి అని వాగ్వాదానికి దిగడంతో చేసేదేమి లేక తిరిగి వెనక్కి తీసుకువెళ్ళారు. మంథని ముదిరాజ్ మహాసభల నియోజకవర్గ ఇంచార్జ్ అట్టెం రమేష్ మాట్లాడుతూ మీరు తెచ్చిన చేపపిల్లలు ఏమాత్రం క్వాలిటీ, క్వాంటిటీ లేవని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి



చర్యలకు పాల్పడి మా ముదిరాజ్‌ల మనోభావాలను దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ముదిరాజ్ లకు మద్దతుగా లొంక కేసారం సర్పంచ్ ఎండి మంజూర్ మాట్లాడుతూ చేపపిల్లల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి మాట వస్తుందని దీనికి చేపపిల్లల కాంట్రాక్టర్ పూర్తి భాద్యత వహించాలని డిఎఫ్ఓ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్డీవోను కలిసిన విఆర్పీ పార్టీ అభ్యర్థి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి బుక్యా నందు నాయక్ జగిత్యాల ఆర్డీవో నరసింహామూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఆయన వెంటే అదిలాబాద్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ డా. తుకారం జావద్ ఉన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్ విరాళం

**-అభినందించిన స్థానికులు**

కోనరావుపేట, ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మనీ వాటర్ ప్లాంట్‌ను విరాళంగా అందజేశారని ప్రధానోపాధ్యాయుడు సత్తు రవీందర్ తెలిపారు. పాఠశాలలో గ్రామానికి చెందిన నల్ల రేశ్వస్, నల్ల లక్ష్మిప్రజ్ఞలతో పాటు 150 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. కాగా వీరికి స్వచ్ఛమైనా తాగు నీరందించేలానే ఉద్దేశంతో విద్యార్థుల తాత నల్ల రాజేశం, తండ్రి నల్ల కమలాకర్‌లు రూ. 25 వేల విలువగల వాటర్ ప్లాంట్‌ను పాఠశాలకు విరాళంగా అందించడం సంతోషంగా ఉందనీ రవీందర్ తెలిపారు. విద్యార్థులకు వాటర్‌ప్లాంట్‌ను అందజేసిన వారిని ఘనంగా సన్మానించడంతో పాటు స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, వైస్‌చైర్మన్ లత, ఉపాధ్యాయులు కిరణ్, పరమేశ్వరీ, ప్రవీణ, శిరీష, అనూషలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ

**- సర్పంచ్ మ్యాకల శిరీష - ముకుందా రెడ్డి**

సైదాపూర్, ప్రభాత వార్త:



పుట్టింటి కానుకగా సిఎం కేసీఆర్ బతుకమ్మ చీరలను ప్రతి ఏడాది అందజేస్తున్నారని సర్పంచ్ మ్యాకల శిరీష - ముకుందా రెడ్డి పేర్కొన్నారు. శనివారం సైదాపూర్ మండలంలోని ఎలాబోతారం గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ మ్యాకల శిరీష - ముకుందా రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఆడబిడ్డలు సంతోషంగా ఉండాలని ఇంటికి పెద్దన్నగా బతుకమ్మ కానుకగా బతుకమ్మ చీరలను తెలంగాణలో ప్రతి ఆడపడుచుకు సిఎం కేసీఆర్ అందజేస్తున్నారని అన్నారు. కులమతాలకతీతంగా 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు సిఎం కేసీఆర్ ఉచితంగా బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని, మహిళలు తెలంగాణ ప్రభుత్వానికి అండగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జయరాజ్, డీలర్ రమ మల్లేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల ముకుంద రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## ఓబులాపూర్ లో బతుకమ్మ చీరల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం ఓబులా పూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అందజేస్తున్న బతుకమ్మ చీరలను శనివారం గ్రామ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూసి పద్మ, మండల టిఆర్ఎస్ నాయకులు పొన్నం మల్లేశంతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కదంతొక్కిన జెఎసి.. భారీ ర్యాలీ.. మానవహారం

**- పి.వి. జిల్లా ఏర్పాటే.. సాధన కమిటీ ధ్యేయం**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజూరాబాద్ కేంద్రంగా పి.వి. నర్సింహారావు జిల్లా ఏర్పాటుకు శనివారం జెఏసి, అఖిలపక్ష నేతలు ఇచ్చిన పిలుపు మేరకు ఐదు మండలాల నుండి ఆశేశంగా జనం తరలివచ్చారు. ప్రభుత్వ పాఠశాల మైదనం నుండి ప్లేకార్డ్స్, బ్యానర్లు చేత పట్టుకుని పి.వి. జిల్లా ఏర్పాటు చేయలంటూ నినాదాలతో పట్టణ పురవీదులు పిక్కటిల్లాయి. ర్యాలీగా నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌక్ కూడలి చేరుకున్నారు. వందలాది మంది మానవహారంగా ఏర్పడి, నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత ఇనుగాల పెద్దిరెడ్డి, బిఎస్పి రాష్ట్ర మహిళ కన్వీనర్ ఆకినపల్లి శిరీష, పల్కల ఈశ్వర్‌రెడ్డి, వర్దనేని రవీందర్‌రావులు హజరయ్యారు. సందర్బంగా పి.వి. జిల్లా సాధన కమిటీ నాయకులు ఇనుగాల పెద్దిరెడ్డి, రవీందర్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ హుజూరాబాద్ గడ్డపై పుట్టిన బిడ్డ భారతదేశానికి ప్రధానమంత్రిగా ఎన్నో సేవలందించి, ఆదర్శంగా నిలిచిన మహనీయుడని, ఆ మహనీయుని పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవడానికి ఆయన పుట్టి పెరిగిన ప్రాంతం సుభిక్షంగా వర్దిల్లాడానికి పి.వి. జిల్లా ఏర్పాటు అవసరమని నాయకులు అన్నారు. రాష్ట్ర ఆవిర్బవించిన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో హుజురాబాద్ ప్రాంతం అన్ని విధాల వెనుకబడి పోయిందని, వాణిజ్య, వ్యాపారాలు దెబ్బతిన్నాయని నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలను కలుపుకుని పి.వి. జిల్లాగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని ఆ మహనీయుని పేరు నిత్యం ప్రజల నోళ్లలో నానుతుందని వారు అభిప్రాయపడ్డారు. కొద్ది రోజుల్లో జరగబోయే అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందే హుజురాబాద్ పి.వి. నర్సింహారావు జిల్లాగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నోట ప్రకటించాలని నేతలు విజ్ఞప్తి చేసారు. జిల్లా ఏర్పాటు జరిగే వరకు ఈ ఉద్యమాలు కొనసాగుతూనే ఉంటాయని, ఈ ప్రాంతంలో పోటీలో నిలబడే అభ్యర్థులు ఈ ఉద్యమాలకు బాధ్యత వహించవల్సి ఉంటుందని జెఏసి సాధన కమిటీ పేర్కొంది. ఈ కార్యక్రమంలో నేతలు హన్మంతు గౌడ్, వేల్పుల రత్నం, ముజాహిద్ హుస్సేన్, వెంకటరత్నం, వేల్పుల ప్రభాకర్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.




# ప్రజల ఆకాంక్ష నెరవేర్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే




**- 20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్**



**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రజల ఆకాంక్ష నెరవేర్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. శనివారం ఎమ్మెల్యే రమేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేములవాడ పట్టణ రూరల్, అర్బన్ గ్రామాల్లోని 450 మంది లబ్దిదారులకు 15 కోట్ల విలువ గల గృహలక్ష్మి నిర్మాణ పత్రాలను అందజేశారు. 100 మందికి లక్ష రూపాయల బిసి బంధు చెక్కులను ఇచ్చారు. కుల సంఘాలకు 2.3 కోట్ల విలువ గల ఎస్‌డిఎఫ్ చెక్కులను అందజేశారు. 15 మంది వికలాంగులకు స్కూటీలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌బాబు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో మోసపోతే గోసపడతామని, రాష్ట్రం ఎవరి చేతుల్లో పెడితే బాగుంటుందో ఆలోచన చేయాలని అన్నారు. 10 సంవత్సరాలలో కేసిఆర్ హయాంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి, దేశంలోనే దిక్సూచిగా తెలంగాణను పెట్టారని చెప్పారు. పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించడానికి మూడవ సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలు కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నాయని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 24గంటలు కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. కెసిఆర్‌ప్రభుత్వం విద్యా, వైద్య రంగంపై వేల కోట్లు పెట్టుబడి పెట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంతంలో అవినీతి అక్రమాలతో ప్రజలు విసుగుచెందారు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల అవినీతి అక్రమాలకు ప్రజలు విసిగివేసారి పోయారని వచ్చే ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మంథని మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన వంద మంది యువకులు మహిళలు వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంతంలో జరుగుతున్న అవినీతి అక్రమాలకు విసుగు చెందిన ప్రజలు ప్రత్యామ్నాయంగా బిజెపివైపు చూస్తున్నారని ఆయన అన్నారు. రోజురోజుకు పెద్దఎత్తున మహిళలు బిజెపిలో చేరుతున్నారని ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ తీసుకవచ్చి మహిళల పట్ల బిజెపి ఉన్న గౌరవాన్ని చూపారన్నారు. మంథని ప్రాంతంలో దళితబంధు, గృహలక్ష్మి, బిసి బందు పథకాలు అర్హులకు కాకుండా బిఆర్ఎస్ కార్యకర్తలకులు పంచిపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్, పెయ్యల కుమార్, మేకల మల్లయ్య, చిన్నవేన సునీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ యోగా మాస్టర్ అవార్డుకు ఎంపికైన సుజాత

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీకి చెందిన యోగా గురువు చేరివల్లి సుజాత బెస్ట్ యోగా అవార్డుకు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ ఇండియా 2023 సంవత్సరానికి గాను ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది. బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో శనివారం అవార్డు ఎంపిక, ఆహ్వాన పత్రాన్ని అందుకున్నారు. ఈ నెల 15న ఢిల్లీలో జరుగనున్న 4వ కాన్ఫరెన్స్‌లో దేశ వ్యాప్తంగా ఎంపికైన అవార్డు గ్రహీతలకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు పానుగంటి రాజలింగంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**- పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి - అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**
**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట్ గ్రామ శివారులో శనివారం నగర్ వన్ యోజన కార్యక్రమంలో భాగంగా రూ.2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్టు పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణానికి అతి దగ్గరగా ఉన్న ఫారెస్టు అంబారిపేట్ ఫారెస్టు అని అన్నారు. రాష్ట్రంలో ఫారెస్టు యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పచ్చదనానికి, అడవుల అభివృద్ధికి కృషిచేస్తున్నారని, క్యాంపస్ ఫండ్స్ 400 కోట్లు కేంద్రం వద్ద ఉంటే పోరాడి తెచ్చిన ఘనత కెసిఆర్‌ది అని అన్నారు. కేంద్రం నుండి 40 శాతం హక్కుగా రావాల్సిన నిధులు 30 మాత్రమే కేంద్రం ఇస్తూ 10 శాతం కోత పెడుతుందని అన్నారు. 1 కోటి రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. 1 కోటి 60 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2 కోట్ల నిధులతో కల్వర్ట్లు, రహదారి, వాచ్ టవర్ అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. గ్రామస్తులు అధికారుల సహకారంతో ఒక చిన్న చెరువు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు చెరువు చాలా అందంగా, ఆహ్లాదంగా తయారు అయిందని అన్నారు. జగిత్యాల పట్టణ పరిసర ప్రజలు ఒకసారి అర్బన్ పార్క్ వీక్షించాలని, వివిధ రకాల 40 వేల మొక్కలు నాటడం జరిగిందని, అడవిని అభివృద్ధి చేసామని, పట్టణాన్ని వీక్షించేలా వాచ్‌టవర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. పార్క్‌ను కుటుంబంతో వచ్చి ఒకసారి వీక్షించాలని కోరారు. మిషన్ కాకతీయ పథకాన్ని కాపీ చేసి కేంద్రం అమృత్ సరోవర్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అమృత్ సరోవర్‌లో కేంద్రం ద్వారా నిధులు కేటాయించే విధంగా అధికారులు కృషి చేయాలని, బోర్ మోటార్, సోలార్ ప్లేట్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ దివాకర్, డిఎఫ్‌వో వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ గంగాధర్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఎంపిటిసి మల్లారెడ్డి, ఎఫ్ఆర్‌వో ప్రణీత్‌కౌర్, అరుణ్‌కుమార్, ఎఫ్‌బివో ఫిరోజ్, ఎంపిడివో శైలజరాణి, ఉపసర్పంచ్ నారాయణ, గ్రామ శాఖ మల్లేశం, రైతుబంధు సమితి సభ్యులు వెంకటేష్, కౌన్సిలర్‌లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓబి తొలగింపుపై వీడియో కాన్ఫరెన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి గుత్తేదారులకు కేటాయించిన ఓవర్ బర్డెన్ తొలగింపుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆర్జీ 2 నుంచి జిఎం ఎల్.వి.సూర్యనారాయణ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గుత్తేదారులకు కేటాయించి ఓబి తొలగించే లక్ష్యాలు సాధించేందుకు ప్రణాళికబద్ధంగా చేసుకోవాలని, ఓబి మెటీరియల్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని, యంత్రాల పూర్తి వినియోగం, తదితర విషయాలను చర్చించి ఏరియా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్జీ 1 ఏరియాలో గత మాసంలో వర్షాల వల్ల కేటాయించిన ఓబి తొలగింపునకు అంతరాయం ఏర్పడిందని, రాబోయే రోజుల్లో లక్ష్యాలకు అనుగుణంగా గుత్తేదారులకు కేటాయించిన ఓబి తొలగించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, సర్వే అధికారి నర్సింగ రావు కూడా పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి

**- జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్**



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** గొర్రెల పంపిణీకి నిధులు కేటాయించి వేగవంతం చేయాలని, ఈనెల 9వ తేదీన రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు గొర్రెల, మేకల పెంపకదారుల సంఘం(జిఎంపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10వేల యూనిట్ల గొర్రెల పంపిణీ చేయాల్సి ఉండగా 4వేల మంది యాదవ, కురుమలు 25శాతం వాటాను చెల్లించి ఎదురు చూస్తున్నారని, అని రెండో విడత ప్రారంభం చేసి 5 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకే కేవలం 6 వందల మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేశారని, మిగిలిన వారికి గొర్రెలు ఇస్తారా లేదా అని గొల్ల కురుములకు అనుమానం కలుగుతుందని అన్నారు. అప్పులు తెచ్చి గొల్ల కురుమలు డిడిలు చెల్లిస్తున్నారని వాపోయారు. నిధుల కొరత వల్ల అలస్యంగా పంపిణీ జరుగుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిధులు మంజూరు చేసి నగదు బదిలీ ద్వారా పథకం అమలు చేసి గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేసే అవకాశం లేదని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హైదారాబాద్ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈనెల 9న మాసబ్ ట్యాంక్ వద్ద ఉన్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలోయాదవ, కురుమలు, ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహాకార సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో జిల్లా నుండి తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొనగాని మహేష్, మెండ శంకర్, తమ్మనవేణి ఓదెలు, వేల్పుల సంతోష్, పోలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రెనే హాస్పిటల్‌లో ఉచిత మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్స



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి, శ్రీలక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో గతంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసి 10 మందికి ఆదివారం ఉచితంగా కీలు మార్పిడి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు డాక్టర్ బంగారి స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 150 మందికి గతంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో అప్పటి కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ చేతులమీదుగా లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన పది మంది అర్హులైన పేదవారికి ఉచితంగా మోకాలు కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రూ.1,80,000 విలువ గల ఈ శాస్త్ర చికిత్సని మందులతో సహా పూర్తి ఉచితంగా చేసి, అనంతరం పేషెంట్లను డిశ్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం మా అమ్మ జ్ఞాపకార్థం రెనే హాస్పిటల్, శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా పదిమంది అర్హులైన పేద వారికి ఉచితంగా కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు చేస్తున్నామన్నారు. పేదవారి కోసం అనేక సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడుతామని తెలిపారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న చికిత్సను పూర్తి ఉచితంగా చేస్తున్నామన్నారు. ఇటువంటి ఉన్నతమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బీఎన్‌రావు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కొత్తపల్లి పట్టణ పరిధిలో ఉన్న విత్తనా పరిశోధన కేంద్రంలో ఉన్న భూమిని ఒక్క మతానికి చెందిన 8 ఎకరాల భూమిని కేటాయించడని వ్యతిరేకిస్తూ అలాట్మెంట్ చేసే విధానాన్ని కొత్తపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై, మాట్లాడుతూ.. గతంఓల కొత్తపల్లి పట్టణంలో ఉన్న పురాతనమైన శివాలయం ఇప్పుడు చీకటి గుడిగా పిలవబడే శివాలయం గుడికి నిర్మాణానికి అదే విత్తన పరిశోధన కేంద్రంలో 5 ఎకరాలు భూమిని ఇవ్వాలని అడిగి కూడా ఇవ్వలేదని, అదేవిధంగా పట్టణంలో వడ్లు అమ్ముకోవడానికి రైతులకు ఐకేపీ సెంటర్‌కు 10 ఎకరాలు అడిగితే కూడా ఇవ్వలేదని, కానీ తక్కువ మెజార్టీ ఉన్న వర్గానికి 8 ఎకరాలు ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ వడ్ల కొనుగోలు కేంద్రనికి 10 ఎకరాలు, అలాగే శివాలయ నిర్మాణానికి 10 ఎకరాలు, దళితులకు 10 సంవత్సరాల నుండి ఇస్తాన్న భూమిని మంజూరు చేయాలని, లేనియెడలా బీజేపీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు కరండ్ల రతన్‌కుమార్, నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివ రాజ్, కరీంనగర్ రూరల్ అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగంటి కుమార్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మూత్తునూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ అధికార ట్విట్టర్ ఖాతాలో రాహుల్ గాంధీ ఫోటోను రావణాసురుడుగా మార్ఫింగ్ చేసి పెట్టడాన్ని నిరసిస్తూ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వంటి మచ్చలేని నాయకుణ్ణి రావణాసురుడుగా మార్ఫింగ్ చేసి పెడతారా ఖబర్దార్ బీజేపీ నాయకుల్లారా అని హెచ్చరించారు. వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పకపోతే మోడీని ప్రజలపై భారం మోస్తున్న రాక్షసుడిగా చిత్రీకరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల అంజన్‌కుమార్, ఒత్త జయపాల్‌రెడ్డి, రేగులపాటి రమ్యారావు, శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, సయ్యద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులను అధికారంతో ఇష్టారాజ్యంగా బదిలీ చేయించుకుంటున్నారు

**- మండల చరిత్రలో కానరాని బదిలీల కొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ఒకప్పటి కంచుకోట పార్టీ పరిపాలన సమయంలో అధికారులను వేధించడాలు, నచ్చకపోతే బదిలీ చేయించడాలు, ఎమ్మెల్యే స్వయంగా అధికారిని బలవంతంగా బదిలీ చేయించటానికి రంగంలోకి దిగిన సందర్భాలు కనిపించలేదని, అయా గ్రామాల ప్రజాప్రతినిధులు కూడా ఉన్నత ప్రజాప్రతినిధుల కనుసన్నల్లోనే నడిచేవారని, కానీ ప్రస్తుత చిగురుమామిడి మండలంలో నాటి పరిస్థితులు కనిపించడం లేదని, అందుకు భిన్నమైన, విచిత్రమైన పోకడలు కనిపిస్తున్నాయని, నేనే రాజు నేను మంత్రి అన్న సందంగా మారిపోయిందని వివిధ పొలిటికల్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, చిగురుమామిడి మండల అభిమానులు అంటున్నారు. తాము చెప్పినట్టు వినడం లేదని, తమ పనులు చేయడం లేదనే అక్కసుతో మండలానికి వచ్చిన ఆరు నెలల వ్యవధిలోనే సదరు ఓ అధికారిని బలవంతంగా బదిలీ చేయించి గ్రేట్ అని అనిపించుకుంటున్నట్లు చర్చలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గతంలో కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఓ మహిళా అధికారి నచ్చలేదని బదిలీ చేయించిన సంగతి కూడా తెలిసిందే. శాఖా పరమైన వేటు కాకుండా అధికారం ముసుగులో అధికారులపై వేటు వేస్తున్నారని, భవిష్యత్‌లో ఇదే ట్రెండ్ కొనసాగితే రానున్న రోజుల్లో చిగురుమామిడి మండలానికి గడ్డు రోజులు వస్తాయని పరిపాలన మరింత కఠినంగా మారుతుందని, సామాన్యులకు సైతం కష్టాలు, ఇబ్బందులు ఎక్కువ అవుతాయని మండల విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, విద్యావంతులు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గత కొన్నేళ్లుగా రక్తం లభ్యత అనేది ప్రధాన సమస్యగా మరిందని టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ బ్రాంచీ మేనేజర్ రామకృష్ణరెడ్డి సూర అన్నారు. ఆరోగ్యకరమైన ప్రతీ వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదాతగా మారడం మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. ఈ విషయంలో అవగాహన కలిగిస్తూ, పలువురికి స్ఫూర్తి కలిగించడానికి టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ ఉద్యోగులు, ఏజెంట్లు ముందుకు వచ్చారు. శనివారం కరీంనగర్‌లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కరీంనగర్ టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అనేక మంది ఉద్యోగులు, లీడర్లు, ఏజెంట్లు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. ఆపదోల ఉన్నవారికి ఉపయోగపడే రక్తాన్ని దానం చేయడం మించిన సంతోషం లేదన్నారు. మా ఈ రక్తదానం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే పేదలకు, మాతాశిశు ఆసుపత్రిలో గర్భిణీలకు ఉపయోగపడటం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమానికి మాకు సహకిరంచిన ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ భాగస్వామి నరేందర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, ఆదర్శ సుమలత, అకౌంటెంట్ మహేందర్, ట్రైనర్ వెంకటేష్ వర్మ, లీడర్లు రాజు గుడెల్లి, దూలం రమేష్ గౌడ్, ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ప్రతిష్టను దిగజార్చి లబ్ధి పొందడానికే బీజేపీ కుట్ర

**- మోడీకు పదవి విరమణ దగ్గర పడింది - పద్మాకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని రావణుడిగా బీజేపీ అధికారిక ట్విట్టర్‌లో పెట్టడాన్ని ఖండిస్తున్నామని, గుజరాత్‌లో వందల మందిని మారణ కాండ చేసారని, మణిపూర్‌లో వందల మంది ప్రాణ నష్టం జరిగిందని, మహిళలను నగ్నంగా ఊరేగింపు చేసారని, ఈ రెండు రాష్ట్రాలలో కూడా బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయని, రావణాసురుడు రాహుల్ కాదని, మోడీకి పదవి విరమణ దగ్గర పడ్డదాని, ప్రజాహిత పథకాలను కొనసాగించేది కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజేయులు గౌడ్ మాట్లాడుతూ.. 5 రాష్ట్రాలోలన జరగబోతున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాహుల్ ప్రతిష్టను దిగజార్చి లబ్ధి పొందడానికే బీజపీ ఇలా చేసిందని, ఈ ప్రపంచంలో అత్యంత నీచమైన పాలన ఏదైనా ఉన్నది అంటే ఆది మోడీ పాలనే అని, నువ్వు నిజమైన దేశ భక్తుడువి అయితే, మతం పేరు లేకుండా మాట్లాడు అని సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై కొత్త జయపాల్‌రెడ్డి విస్తృత ప్రచారం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శనివారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో వాకర్స్‌ను కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి కలుసుకుని మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారి నుండి అపూర్వ మద్దతు లభించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కిమ్‌ల కరపత్రాలు అందజేస్తూ, వాటివల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. యునివర్సిటీ పరిసరాలను కలియతిరిగి అందరి మద్దతు కోరారు. రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తొర్తి నాగరాజు జన్మదినం సందర్భంగా యూనివర్సిటీ గేట్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పంపిణీ చేశారు.



# సమస్యలతో మొదలైన సర్వసభ్య సమావేశం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి తడక రాణి శ్రీకాంత్ అధ్యక్షతన ఎంపిడివో పల్లవి, సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు సమక్షంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న మౌళిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, తదితర అంశాలపై ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం, పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్, విద్య, వైద్య, ఉపాధి, మొక్కల సంరక్షణ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచులు, ఎదుట వాటి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా మన ఊరు మన బడి కింద పనులు చేసి నెలలు గడుస్తున్నా బిల్లులు రావడం లేదని సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవీందర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మిషన్ భగీరథ ఏఈ, డిఈలు, రెండుమూడు రోజులలో సమస్యలు పరిష్కారం చేసి నీరు వచ్చేలా ప్రయత్నం చేస్తామని సర్వసభ్య సమావేశంలో సమాధానం ఇచ్చారు. అదే విధంగా మర్రిపల్లిగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలలో గతంలో అంగన్‌వాడీ టీచర్ పనితీరుపై సర్పంచ్ ప్రశ్నించారు. అంగన్‌వాడీ పాఠశాలలో విద్యార్థులతో అంగన్‌వాడీ టీచర్ గాని, ఆయమ్మలు లేకపోవడం వలన విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసినప్పుడు రాజకీయవేత్తల ద్వారా ఇతరులు ద్వారా ఒత్తిడి చేయించడంపై అంగన్‌వాడీ టీచర్, అయమ్మలను సమర్థించుట పట్ల ఐసిడిఎస్ అధికారులపై సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ అధికారులను డ్యూటీ చేస్తారా.. లేదా రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. అనంతరం ఈ సమావేశంలో ఎంపిపి తడక రాణి శ్రీకాంత్ మాట్లాడుతూ కమలాపూర్ మండలం హన్మకొండ జిల్లాలోనే అభివృద్ధి లో మొదటి స్థానంలో ఉందని, కమలాపూర్ సిఐ, ఎంపిడివో, ఎంపిపి ఇలా వారి శాఖల అభివృద్ధి చూసి ప్రభుత్వం వారిని ఉత్తమ అవార్డులను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అభివృద్ధిలో ఇంకా కమలాపూర్ మండలం ముందుకు తీసుకురావాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఎంపిపి కోరారు. అదే విధంగా సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటిసులు పంపవలసిందిగా ఎంపిడివో పల్లవిని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్నిగ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన వైద్య సిబ్బంది లేక సమయానికి డాక్టర్లు రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 8 సంవత్సరాలు మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ అదే విధంగా 20 నెలలుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ గా ఉన్న కౌశిక్ రెడ్డి ఆసుపత్రిని పట్టించుకోవడం లేదని తెలిపారు. ఆసుపత్రిలో సరైన వైద్యసిబ్బందిని వైద్య సదుపాయాలను కల్పించాలని కోరుతూ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్తున్నట్లు సమ్మిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిడ్డి రాము, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, ఆవుల తిరుపతి యాదవ్, ఇర్ఫాన్ పాషా, రాఘువేంద్ర శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన తుమ్మేటి..



అదే విధంగా జమ్మికుంట పట్టణంలో ఇటీవల పలువురు మృతి చెందగా మృతుల కుటుంబాలను మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మైస మహేందర్, ఆవుల తిరుపతి యాదవ్, ఇర్ఫాన్ పాషా, రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల రాస్తారోకో

కోరుట్ల, ప్రభాతవార్త

ప్రభుత్వానికి కార్మికుల సమస్యలను పట్టించుకోనందుకు నిరసనగా మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం రాస్తారోకో చేపట్టారు. గత 19రోజులుగా మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత ్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికులను ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు శుక్రవారం కోరుట్లలో వంద పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా కార్మికుల సమస్యల వినతిపత్రం అందజేయుటకు వస్తే తిరస్కరించడం సరికాదన్నారు. కనీసం కార్మికులతో మాట్లాడ లేని పరిస్థితుల్లో ఉన్నటువంటి మంత్రికి నిరసనగా రాస్తారోకో చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు కొంక భాగ్య, సంగం పద్మ, చుక్క లక్ష్మీ, లక్ష్మీరాజం, అంకుష్, లత, రాధ, దశరథం తదితరులు పాల్గొన్నారు.

# రేకొండలో కొండ చిలువ కలకలం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో శనివారం రోజున రాత్రి సమయంలో జనావాసాల్లోకి కొండ చిలువ రావడంతో గ్రామస్థులు భయపడి చంపివేశారు. గ్రామంలోని శివాలయం సమీపంలోకి కొండ చిలువ రావడంతో చూసిన కొంత మంది గ్రామస్థులు స్థానికులకు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించి నిపుణుల సహాయంతో చంపించివేశారు. గ్రామంలో ఉన్న కొండపై నుండి వచ్చిందేమోనని గ్రామస్థులు భావిస్తున్నారు.

# జైల్ అదాలత్‌లో పాల్గొన్న జిల్లాకు చెందిన 10 మంది ఖైదీలు

ముత్తారం, ప్రభాతవార్త.

కరీంనగర్ జిల్లా జైలులో శనివారం జైల్ అదాలత్‌ను చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ పెద్దపల్లి ఎం.అర్జున్ నిర్వహించారు. ఈ జైలు అదాలత్‌లో జిల్లా జైలు కరీంనగర్‌లో పెద్దపల్లి జిల్లాకు సంబంధించి 10 మంది ఖైదీలు 18 కేసులను పరిష్కరించి, శిక్ష, జరిమానా విధించారు. కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి జి.సమ్మయ్య, జైలర్ బి.రమేష్, పి.శ్రీనివాస్, డిప్యూటీ జైలర్స్ ఎ.శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సుధాకర్ రెడ్డి, ఎల్.రమేష్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సీ కౌన్సెల్ లాయర్ నుచ్చు శ్రీనివాస్, వివిధ కోర్టులకు సంబంధించి కోర్టు సిబ్బంది, గార్డింగ్ సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉంది

వేములవాడ, ప్రభాతవార్త.



ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని, మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో సర్వం కోల్పోయిన నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే రమేష్‌బాబుతో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం, శభాష్‌పల్లి ఆర్అండ్ఆర్ కాలనీల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్మెడ మాట్లాడుతూ ఈప్రాంతంతో నాకు చిన్నతనం నుంచే అనుబంధాలు, అనుభవాలు ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఎమ్మెల్యే రమేష్ బాబుల కృషితో మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలటు ఇప్పటికే ఎన్నో పరిష్కారం అయ్యాయని, మళ్లీ ఒకసారి బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇస్తే మిగిలి ఉన్న సమస్యలన్ని పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముంపు గ్రామాల్లోని యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో మంత్రి కెటిఆర్ ఇప్పటికే రూ.600 కోట్లతో అమెరికా దేశ సహకారంతో చేపల పెంపకం, పరిశ్రమల ఏర్పాటుకు పునాది పడిందని, దీంతోసుమారు 500 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు స్థాపించి, ముంపు గ్రామాల యువకులకు ఉపాధి కల్పించాన్నదే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

# హుజూరాబాద్ వార్త

# లో వోల్టేజ్ సమస్య పరిష్కారం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో లో వొల్టేజ్ సమస్య తలెత్తడంతో సమస్యపై హారిక సదానందం వినియోగదారు మండలిలో ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు లో వొల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో కరెంటు లో వొల్టేజ్ తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని టిఎస్ఎన్‌పిడిసిఎల్ వినియోగదారుల ఫోరంలో వార్డు కౌన్సిలర్ దేశిని రాధ సదానందం ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు రూ. 7 లక్షలు మంజూరు చేసి 3 లైన్స్ ఉన్న స్తంభాలకు 5 లైన్స్ పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి తో కలిసి పనులను ప్రారంభించారు. విద్యుత్ అధికారులు కరెంటు పోల్స్, కాసారాలు, వైర్ సమకూర్చి పనులను పూర్తి చేయడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు దేశిని రాధ సదానందం, శ్రీపతి నరేష్ గౌడ్, నరేడ్ల రాజేశం, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కేసీఆర్..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి వారి సంక్షేమానికి తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని



జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఆడపడుచుల పై అభిమానంతో ప్రతి ఏడాది బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, సిఎం కేసీఆర్ నాయకత్వంలో మూడవసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంభునిపల్లి గ్రామ సర్పంచ్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపిపి తిరుపతి రావు, గ్రామ కార్యదర్శి మధు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజపల్లి సదయ్య, మహిళలు రాధా, కోమల, మంజుల, సరళ, ఉమా, గ్రామ వార్డు సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మెన్‌ను కలిసిన భాస్కర్

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ నూతన చైర్మెన్‌గా నియమించిన బక్కి వెంకటయ్యను హైదరాబాద్‌లో తన ఛాంబర్లో తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ కార్యనిర్వాహక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారంలో చైర్మెన్, సభ్యులు ముందుండాలని, గతంలో జరిగిన అనేక సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కుల వివక్షపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా సదస్సు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల శంకర్, నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజక వర్గ ఆర్ఎంపి వైద్యులకు అండగా ఉంటాం

**-ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలోని ఆర్ఎంపి, పిఎంపిలకు, మెడికల్ అసోసియేషన్‌కు అండగా ఉంటామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని అడ్డగుంటపల్లిలో ఫంక్షన్ హాల్ ఆర్ఎంపి, పిఎంపి, మెడికల్ అసోసియేషన్‌తో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి చేయాలని ఆలోచన కలిగిన వారే ఆర్ఎంపి వైద్యులని అన్నారు. రామగుండం నియోజక వర్గంలోని ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత గత నాలుగున్నర సంవత్సరాల కాలంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సహాయ, సహకారాలు సేవ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుంది తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరిట ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పాలన చేస్తున్న నాలుగు రాష్ట్రాలో తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా అని ప్రశ్నించారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఆర్ఎంపిలు, మెడికల్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలుస్తానని, వారికి ఎల్లవేళలా తాము అండగా ఉంటామని, సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, జంగపల్లి సరోజన, అసోసియేషన్ బాధ్యులు రాజేందర్, సుదర్శన్, ముస్తాఫా, కొండ రమేష్, బాబుమియా తదితరులున్నారు.

# రుడా చైర్మన్‌గా ఎల్లయ్య యాదవ్ ?

**- అనుభవానికి సమర్ధవంతమైన చోటు**
**- సముచిత స్థానంకు ఎంపిక చేసిన కెటిఆర్**
**- మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదన బలపరుస్తున్న ఎమ్మెల్యే చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) చైర్మన్‌గా గోదావరిఖని పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్‌ను నియామకం చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పదకొండు కార్పొరేష న్‌లలో అన్ని కార్పొరేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిటీల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో రామగుండం కార్పొరేషన్‌లో కూడా ఒక సీనియర్ నాయకున్ని చైర్మన్‌గా నియమించి, రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వచ్చిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకొని రుడా ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ ప్రతిపాదనలు కొంత కాలంగా పెండింగ్‌లో పెడుతున్నప్పటికీ ఇటీవల రామగుండం ప్రాంతంలో ఏర్పడిన రాజకీయ పరిణామాల ఫలితంగా వెంటనే రామగుండంలో రుడా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిర్ణయం తీసుకున్నారు. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ఇటీవల ఏర్పడిన రాజకీయ పునరావాసం కోసం రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి సీనియర్ నాయకులు, కార్మిక నాయకులు ఇలా అయిదుగురు నా యకులు పార్టీ టికెట్ కావాలని పార్టీ అధిష్టానంను సైతం కోరిన విషయం తెలిసిందే. రామగుండం రాజకీయాలలో పెద్ద ఎత్తున రాజకీయ తుఫాన్ చెలరేగిన దరిమిలా పార్టీ అదిష్టానం కూడా చొరవ తీసుకొని ఆ అయిదుగురు ఆశావాహులకు కొన్ని ప్రతిపాదనలు చేసింది. అందులో అప్పటికే ప్రతిపాద నలో ఉన్న రుడా ఏర్పాటు చేయాలని పార్టీ అధిష్టానం చర్చించారు. ఈ సమయంలో రాష్ట్ర మంత్రి, పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గోదావరిఖని వాస్తవ్యులైన కొప్పుల ఈశ్వర్ రామగుండం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా గోదావరిఖని పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు, అన్ని విధాల సమర్ధత కలిగిన నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్‌ను చైర్మన్‌గా నియమించాలని ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సైతం అంగీకరించారు. ఈ నేపథ్యంలోనే పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రుడా చైర్మన్ ప్రతిపాదనతో ప్రభుత్వం రుడా నియమించాలని నిర్ణయించారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర మంత్రి కెటిఆర్ సానుకూలంగా స్పందించినట్లు ఇక్కడ పార్టీ వర్గాలలో ప్రచారం జరుగుతుంది. అలాగే రామగుండం రుడా ప్రతిపాదనలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా సానుకూలంగాస్పందించి, త్వరలోనే ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అంతేగాకుండా ఇటీవల రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ గోదావరిఖని పట్టణానికి దశాబ్ధి ప్రగతి ఉత్సవ సభకు వచ్చిన సందర్భంగా కెటిఆర్ పార్టీ నాయకులతో ఎల్లన్న మీ పని మరో రెండు, మూడు రోజులలో అయిపోతుందని పార్టీ శ్రేణుల సమక్షంలో బాహాటంగా చెప్పడం వల్ల కూడా ఎల్లన్న కూడా త్వరలోనే రుడా చైర్మన్ అవుతారని, మా అందరి సమక్షంలో మంత్రి కెటిఆర్ చెప్పారని, ఇక్కడ అందరూ బాహాటంగా అనుకుంటున్నారు. రామగుండం మున్సిపాలిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి కౌన్సెలర్‌గా, కార్పొరేటర్‌గా ఎన్నికవడమే గాకుండా కొన్ని పర్యాయాలు టిడిపి హయాంలో కౌన్సెల్ ఫ్లోర్ లీడర్‌గా, రామగుండం మున్సిపల్ కౌన్సెల్‌లో నాయకత్వం వహించిన అనుభవం ఉన్న పాతపల్లి ఎల్లయ్య యాదవ్ రుడా చైర్మన్‌గా అన్ని రకాలుగా సమర్ధవంతంగా నిర్వహిస్తారని ఇక్కడి రాజకీయ వర్గాలలో, ప్రజలలో కూడా అభిప్రాయం వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఒక సీనియర్ నాయకుడు స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి, ఎమ్మెల్యే ప్రతిపాదించిన నాయకుడు పాతపల్లి ఎల్లయ్య యాదవ్ చైర్మన్ నియామకం ఉత్తర్వులు ఎప్పుడు ఎప్పుడా అని ఇక్కడి ప్రజలు, రాజకీయ వర్గాల నాయకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఆలరించిన ఫ్రెషర్స్ డే వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.




ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఆలరించాయి. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్, మిమిక్రీ సాంగ్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ముత్తారం కళాశాల ప్రిన్సిపాల ఎస్.కె.లాయక్ అలీ మాట్లాడుతూ వినోదంతోపాటు విద్య కూడా చాలా అవసరమని, విద్యార్థులకు కళాశాలకు రెగ్యూలర్‌గారావాలని, అన్నింటిని విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. అందరూ అధ్యాపకులు, 100 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బదిలీపై వెళ్లి, కొత్తగా వచ్చిన అధ్యాపకులను ఈ సందర్భంగా సన్మానించారు.

## బిఎస్‌పి నాయకుల ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి గడపగడపకు ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేను కలిసి సమస్యలు చెబుదాం అనుకుంటే ముందస్తుగా పోలీసులచే బిఎస్‌పి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదని అన్నారు. వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కనగర్తి గ్రామానికి ఏం అభివృద్ధి చేశారు. ఎన్ని దళిత బంధు, ఎన్ని బిసి బంధులు, ఎన్ని గృహలక్ష్మి, ఎన్ని డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగ భృతి ఎంత మందికి ఇస్తున్నారో చెప్పాలని మనోహార్ రెడ్డిని బిఎస్‌పి నాయకులు ప్రశ్నించడానికి వెళ్తుంటే అన్యాయంగా అక్రమ అరెస్టులు చేస్తే మీరు మా పోరాటాన్ని ఆపలేరని బిఎస్‌పి నాయకులు హెచ్చరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇసుక దందాలో హస్తముంది కనుకనే చేసిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేను ప్రశ్నించడానికి వాళ్ళు ముందుకు రాలేకపోయారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోశాధికారి ఎండి. రియాజ్, కళ్యాణం మహేష్, బండ నిఖిల్ కుమార్ యాదవ్, దొడ్డి అశోక్, ఆవుల శ్రీనివాస్, పిట్టల శివ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఓసిపి 3 సిహెచ్‌పి కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన సిహెచ్‌పి కార్మికులను శనివారం కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జివల్ బంకర్ బురద నీటితో నడవలేని పరిస్థితుల్లో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకోవడం లేదని, ఫీడర్లలోని ఎసీలు పనిచేయకపోవడం, క్యాబిన్ గ్లాసులు పగిలిపోయిన వాటిని మార్చలేదని, వాటర్ కూలర్ చెడిపోయి వారం రోజులైనా తగిన చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే సిహెచ్‌పి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. జిఎం కమిటీ సభ్యులు ఐ.సత్యం, ఫిట్ కార్యదర్శి గుమ్మడి సుందర్, రెసిడెన్షియల్ కమిటీ సభ్యులు అనిల్ రెడ్డి, కమిటీ సభ్యులు కోటేశ్వర రావు, సేఫ్టీ కమిటీ సభ్యులు కనకయ్య, నాయకులు రమేష్, శంకర్, మల్లేష , ప్రభాకర్, సదానందం తదితరులున్నారు.

## 16వ డివిజన్‌లో బతుకమ్మ చీరల పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 16వ డివిజన్‌లో కార్పొరేటర్ మందల కిషన్ రెడ్డి శనివారం బతుకమ్మల చీరల పంపినీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ యేటా ముఖ్యమంత్రి కెసిఆర్ దసరా పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది బొద్దుల శ్రీనివాస్, రేషన్ డీలర్ కుమార్, డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలు తిప్పనవేని స్వరూప, ఎండి.పాషా, వంగరి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## ఓదెల మల్లిఖార్జున స్వామి ధర్మకర్తల నియామకం

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయ ధర్మకర్తలు మేకల మల్లేశం యాదవ్, కనికి రెడ్డి సతీష్, మూడెత్తుల రమేష్, రాపర్తి మల్లేశం, ఆరెల్లి మొండయ్య, రౌతు స్వర్ణలత, కర్రె కుమారస్వామి, గంప కిషోర్, పరుపాటి నరేందర్ రెడ్డి, చింతం మొగిళి, దాసరి రాజయ్య, మూడెత్తుల శ్రీనివాస్, చింతం వెంకటస్వామి, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్యలను దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ నియమించినట్టుగా మేకల మల్లేశం యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మీల్స్ ఆన్ వీల్స్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా 12వ రోజు 150 మందికి ఉచిత అల్పాహార వితరణ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు లయన్ సాదుల వెంకటేశ్వర్లు తెలిపారు. క్లబ్ పెద్దపల్లి అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కన్వీనర్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, కో కన్వీనర్‌లు మట్ట రాంరెడ్డి, కె.మహేందర్ రెడ్డి, క్లబ్ సెక్రటరీ వేల్పుల రమేష్, ఉపాధ్యక్షులు మీసాల సత్యనారాయణ, సీనియర్ సభ్యులు కావేటి రాజగోపాల్, చందా శ్రీనివాస్, రాంచందర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీతో స్కాములు... బిఆర్ఎస్ పార్టీతో స్కీములు

**- మరోసారి ఆశీర్వదించి ఆదరించండి మరింతగాఅభివృద్ధి చేస్తా**
**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

చొప్పదండి ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 40 లక్షల రూపాయల నిధులతో నూతన ఆరోగ్య ఉపకేంద్రం, బ్రహ్మణకుంట, స్మశానవాటిక నిర్మాణం, గాందీనగర్, యూత్ బిల్డింగ్ మిగిలిన పనులు పూర్తి చేయుటకు వార్డులో విద్యుత్ సరఫరా ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ఒగ్గడోలు కళాకారులు డోలు చప్పుల్లతో బాజా సంచా పేల్చుతూ మంగళ హారతుల మధ్య స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు ఘన స్వాగతం పలికారు. వార్డు ప్రజల పక్షాన ఎమ్మెల్యేకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి నెలవు తెలంగాణ ప్రభుత్వమని ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి, అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కష్టాలు, నష్టాలు అవమానాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతో స్కాములు బిఆర్ఎస్ పార్టీతో స్కీములు అని ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు, బలిదానాలు, జరిగాయని మళ్లీ కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తున్నారని ఐదేళ్లలో ఒక్కనాడు కనిపించలేదని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని, అలాంటి నాయకులను నమ్మకూడదని అన్నారు. నేను మీ స్థానిక నియోజక వర్గ బిడ్డను స్థానికుడను ఇంకా నిధులు తెస్తా అభివృద్ధి చేస్తా మునుపెన్నడు లేని అభివృద్ధి ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, బోయినపల్లి వినోద్‌కుమార్ సహకారంతో చొప్పదండి నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ ఫోరం చైర్మెన్, 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు, వైద్యాధికారి కట్ల రమాదేవి, మార్కెట్ వైస్ చైర్మెన్ బీకట్ల రాజశేఖర్, కొలిమికుంట సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్, వార్డు ప్రత్యేక అధికారి దీపక్, మాజీ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, ఆశా వర్కర్లు, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుక బతుకమ్మ చీరెలు

**- 6వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫోరం జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని 6వ వార్డులోని చౌకదరల దుకాణం వద్ద ఆడబిడ్డలకు సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం పక్షానా అందజేసిన బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా 2017 లో సిఎం కెసిఆర్ ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుకగా, మరమగ్గాల చేనేత కార్మికులకు జీవనోపాధికి తోడ్పాటు అందించే దిశగా బతుకమ్మ చీరెల పంపిణీకి సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ సిఎం కెసిఆర్ పాలనలోనే పండుగలకు ప్రత్యేక గుర్తింపు లభించిందని వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ బిజిలి అనిత,



మోప్మా ఆర్పీలు మాచర్ల భారతి, వసంత, వార్డు అధికారులు గట్టయ్య, జ్యోతి, సాయికృష్ణ, డీలర్ విజయ్ పాల్గొన్నారు.

## అరెస్టుల వల్ల మా పోరాటాలు ఆపలేరు

**- ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్**

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రెవెల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రణాళిక వైస్ చైర్మెన్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పర్యటన సందర్భంగా రెవెల్లి కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్ గ్రామశాఖ అధ్యక్షులు కొత్తూరి అజయ్ లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల అఖిల్ మాట్లాడుతూ మీ అరెస్టుల వల్ల మా పోరాటాలు ఆపలేరని అన్నారు. మా కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందో తెలుస్తుందని, రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతారని అన్నారు. ప్రజలే మీకు బుద్ది చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కనుమల్ల రాజశేఖర్, రెవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరి అజయ్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు సంబోజి లక్ష్మణ్, పేసరి కళ్యాణ్, సాయిల్ల రాజు, సాయిల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే కార్యక్రమం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ నేషనల్ హెల్త్ సర్వేలో భాగంగా కుటుంబానికి సంబంధించిన పెద్ద యొక్క పేరును నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి సర్వే కరీంనగర్ జిల్లాలో ఐదు గ్రామాలు సెలెక్టు అయినవని, అందులో కొలిమికుంట గ్రామం ఒకటని సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సర్వేను సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, ప్రారంభించారు. ఈ సర్వె రెండు రోజులు కొనసాగుతుందని అన్నారు. రాబోవు రెండు నెలలు వచ్చే వైద్యాధికారుల కోసం మ్యాపింగ్ తొడ్పడుతుందని, ఈ నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వేలో భాగంగా గ్రామంలో ఆరోగ్య కుటుంబ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వే ఐటి రాజేందర్ రెడ్డి, లిస్టర్ ఉదయ్‌కిరణ్, మ్యాపేర్ మారుతి చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, కో ఆప్షన్ సభ్యులు తాళ్లపల్లి గంగ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్‌లు నెరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనుకయ్య, నాయకులు నెల్లి లక్ష్మయ్య, వడ్లూరి రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన యువకులను సన్మానించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, ఎస్ఐ..

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో జమ్మికుంట మున్సిపాలిటీకి చెందిన నలుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయిన యువకులు గౌస్, సోహెల్, సల్మాన్, రామకృష్ణలను మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, ఎస్ శ్రీధర్‌లు అభినందించారు. వారిని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించి నందుకు మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. 4 వ వార్డు కౌన్సిలర్ స్వరూప శ్రీహరి, 20వ వార్డు కౌన్సిలర్ రాధ సదా నందం, కొత్తపల్లి మాజీ ఉప స ర్పంచ్ శ్రీనివాస్, వెంకటేష్, ఖలీల్ పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## రావణాసుర దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి ప్రభాతవార్త:



బిజేపి అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రావణాసురిడిగా చిత్రం పెట్టినందుకు తెలంగాణ రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు చొప్పదండిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్రమోడి రావణాసుర దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశానికి దుర్యోధనుడు దుశ్శాసుని లాగా మోడి అమిత్‌షా వ్యవహరిస్తున్నారని వారు తీసుకొచ్చిన దేశంలో ఏ సంక్షేమ పనైనా నోట్ల రద్దు, వందేమాతరం రైతుల, ఎన్నో లోప బుద్ధ పనులు కాంగ్రెస్ పాలనలోనే భారతదేశం సుభిక్షంగా ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ పెరుమండ్ల గంగయ్య గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది రాజేందర్, పట్టణ అధ్యక్షులు కనుమల్ల రాజశేఖర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంబోజి సునిల్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, సీనియర్ నాయకులు కడారి శంకర్, మావురపు రాములు, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, సత్తు శ్రీను, దూస కైలాసం, కళ్యాణ శ్రీనివాస్, పట్టణ కిసాన్ సెల్ బొడిగె తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొలిమికుంటలో బతుకమ్మ చీరెల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకగా మహిళల అందరికి బతుకమ్మ చీరలు ముఖ్యమంత్రి కెసిఆర్ పంపించారని ఇట్టి బతుకమ్మ చీరెలను సర్పంచ్‌తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి తోట కోటేష్, ఉపసర్పంచ్ సత్తు తిరుపతిలు అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మహిళల కోసం అనేక పథకాలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి ముఖ్యంగా మహిళలు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫీ చేసిన ఘనత కెసిఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రవళిక, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సత్తు తిరుపతి, సత్తు పర్శరాములు, కో ఆప్షన్ సభ్యులు తాళ్లపల్లి గంగ, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్‌లు నెరుమట్ల మల్లేశం, చొక్కల కనుకయ్య, నాయకులు నెల్లి లక్ష్మయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహా సభను విజయవంతం చేయాలి

వీణవంక, ప్రభాత వార్త:

నేడు హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ పరిధిలోని మైదానంలో జరిగే ముదిరాజ్ మహా సభకు వీణవంక మండలంలోని ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ లు అధికసంఖ్యలో తరలివెళ్ళి విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నేతలు అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మండల సత్తా చాటాలని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కొలిపాక తిరుమల్, బిసి సంక్షేమ సంఘాల మండల అధ్యక్షులు మోటం వెంకటేష్, రాష్ట్ర సాంస్కృతిక కళాకారుడు గొనెల సమ్మయ్య, బేతిగల్ గ్రామశాఖ అధ్యక్షులు సారయ్య, ఎలబాక గ్రామ శాఖ అధ్యక్షుడు పోలు అర్జున్, కోలిపాక వెంకటేష్ తో వివిధ గ్రామాల ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

# బిఎస్‌పికి రాజీనామా బాటలో మంద రవీందర్...??

మల్యాల, ప్రభాత వార్త:
బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ అడ్వకేట్ మంద రవీందర్ ఆ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. తన అభిమానులు, అనుచరులతో కలిసి త్వరలోనే ఈ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. గత 13 సంవత్సరాలుగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ నెట్ వర్క్‌లో పని చేసిన మంద రవీందర్ అనూహ్యంగా 2018లో బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజక వర్గం బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. అప్పటి నుండి బహుజన్ సమాజ్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీగా కొనసాగుతూ నియోజకవర్గంలో చాలా చురుకుగా పనిచేస్తూ ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వ నినాదాలను ఎండగడుతూ వాటిలో చురుకుగా వ్యవహరించారు. అయితే



ఈసారి కూడా టికెట్ తనకే దక్కుతుందని ఆశించి విజయ సాధనకై బహుజన్ సమాజ్ పార్టీని ముందుకు తీసుకెళ్ళడానికి శాయశక్తుల పని చేస్తున్న క్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధిష్టానం ఇటీవల ప్రకటించిన బిఎస్‌పి అభ్యర్థుల తొలి 20 మంది జాబితాలో మంద రవీందర్ కు చోటు దక్కపోవడంతో ఆయన తీవ్ర నిరాశకు గురై పార్టీని వీడనున్నట్లు తెలుస్తుంది. వ్యయ ప్రయాసలకు ఓర్చి పార్టీని అభివృది చేసి పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కాదని కొత్తవారికి టికెట్ కేటాయించడం వల్ల మంద రవీందర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, తన అనుచరులతో కలిసి త్వరలోనే తన కార్యచరణ పై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఇప్పటికే ఏనుగు గుర్తుతో గంగాధర మండల కేంద్రంలో బిఎస్‌పి కార్యాలయాన్ని కూడా తెరిచి ఇతర ప్రచార సాధనాలు కూడా సిద్ధం చేసుకున్న వేళ రాష్ట్ర అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో రగులుతున్నారని, తనకు జరిగిన అన్యాయం పై తాడోపేడో తేల్చుకుంటారని కూడా ప్రచారం జరుగుతుంది.

# ప్రతిపక్షాలకు మరోసారి భంగపాటే : ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

## -- కనగర్తిలో ఇంటింటా ప్రచారం.... ఎమ్మెల్యేకి దాసరికి ఘన స్వాగతం

ఓదెల, ప్రభాత వార్త:
పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మరోసారి భంగపాటు తప్పదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కి ఓదెల మండలం కనగర్తి గ్రామ ప్రజలు గజమాల వేసి మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. శనివారం ఇంటింటా ప్రచారానికి వెళ్ళిన దాసరిని ప్రజలు అప్యాయంగా పలకరించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా మేమున్నామంటూ భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... గత 40 ఏళ్ళలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర ఏళ్ళలో చేసి చూపామన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని పథకాలను సిఎం కేసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రైతాంగానికి ముందస్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎకరానికి ప్రతి ఏడాది 10వేల రూపాయలు పంట పెట్టుబడి కింద అందిస్తున్నామని అన్నారు. రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు, మైనార్టీ బంధు, బిసి బంధు, షాదీ ముభాకర్, కేసీఆర్ కిట్టు, బ్రేక్ ఫాస్ట్ పథకం లాంటి ఎన్నో పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయన్నారు. ఓట్ల కోసం ప్రతిపక్షాలు దొంగ హామీలు ఇస్తాయని వాటిని నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ ఓటు వేస్తే మరోసారి కరెంటు కష్టాలు తప్పవని, మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందన్నారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు





చేయని పథకాలు తెలంగాణలో అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. దమ్ముంటే తెలంగాణ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు ఎన్నికల్లో ఆదరించిన విధంగానే మరోసారి కారు గుర్తుకు ఓటేసి గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

### -- మహిళల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం అండ....

ఓదెల మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్ లో ఐకెపి మహిళా సంఘాలతో నిర్వహించిన సమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... మహిళల పేరు నిలబెట్టుటకు మహిళ సంఘాలకు రుణాలు ఇవ్వడమే కాకుండా మహిళలకు కళ్యాణ లక్ష్మి, గృహలక్ష్మి మరెన్నో పథకాలు పెట్టి మహిళలను ముందు నడిపించాలని ఉద్దేశ్యంతో సిఎం కేసీఆర్ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఈ సందర్భంగా ఐకెపి మండల సమైక్య సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఎమ్మెల్యేకు తెలుపగా వారు వెంటనే స్పందించి వెంటనే కార్యాలయానికి బోర్‌వెల్ వేయించి 100 కూర్చీలు ఇస్తామని అలాగే మండలంలో నిర్మించిన శ్రీ శక్తి భవనంను కూడా ఐకెపి కార్యాలయాన్ని ఇప్పిస్తానని పూర్తి హామీ ఇచ్చారు. మహిళలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనపర్తి గ్రామ సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, పెద్దపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, రైతు బంధు జిల్లా డైరెక్టర్ కందుల సదాశివు, పార్టీ అధ్యక్షులు రావుల స్వామి, సర్పంచులు ఆళ్ళ రాజిరెడ్డి, పులుగు తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఐకెపి మహిళా సంఘం కమిటి సభ్యులు, వివిధ గ్రామాల విఏవోలు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలు పొందిన యువ ఫౌండేషన్ అభ్యర్థులను అభినందించిన జిల్లా ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త.
యువ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన 21 మంది కానిస్టేబుల్లుగా ఉద్యోగం సాధించడంతో వారిని, యువ ఫౌండేషన్ సారధి రాజశేకర్‌ను శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన పోలీసు ఉచిత శిక్షణ ఇస్తున్న రాజశేఖర్ లాంటి వ్యక్తులు ఉండటం గొప్ప విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్ర చారి తదితరులున్నారు.



# న్యాయం చేయండి

## - సెస్ చైర్మన్‌కు రైతుల వినతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో పలు గ్రామాలకు చెందిన పౌల్ట్రీ రైతులు తమ పౌల్ట్రీకి సంబంధించిన సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా కోసం గతంలో పని చేసిన సెస్ డైరెక్టర్‌కు, సంబంధించిన కాంట్రాక్టర్‌కు 20లక్షల వరకు డబ్బులు చెల్లించామని, అయితే రశీదు ఇవ్వలేదని, కానీ విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నామని, ఇప్పుడు విద్యుత్ సిబ్బంది అప్పటి కనెక్షన్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, సంస్థకు డబ్బులు చెల్లించలేదని, వాటిని తొలగిస్తున్నారని మండల రైతులు శనివారం సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు విజ్ఞప్తి చేశారు. చందుర్తి, రుద్రంగి మండలాలకు చెందిన పౌల్ట్రీ రైతులు సుధాకర్ రావు, దేవరాజు, మ్యాకల పర్శ రాములు, దశరథం, నాగిరెడ్డి తదితరులు విజ్ఞప్తి చేసిన వారిలో ఉన్నారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# వేములవాడ వార్త

## గూడూరి లక్ష్మి మధు ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణం మార్కండేయకాలనీ 25వ వార్డు కౌన్సెలర్ గూదరు లక్ష్మి మధు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు చేతుల మీదుగా గృహలక్ష్మి ప్రొసిడింగ్, బిసి బంధు చెక్కులు అందజేశారు.

## మున్సిపల్ కార్యాలయం ముందు ఎఐటియుసి నాయకుల ధర్నా

వేములవాడ టౌన్, ప్రభాతవార్త.



మున్సిపల్ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎఐటియుసి ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులు కడారి రాములు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి ప్రకారం ఆగి ఉన్న ఆరు నెలల వేతనం వెంటనే చెల్లించడంతోపాటు, మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు నెలకు 26వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని రావణునిగా చిత్రీకరించి ఫోటోలు మార్ఫింగ్ చేయడంతో శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఈ పార్టీ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ఎన్ని కుట్రలు చేసిన సాగవన్నారు. తెలంగాణలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి కులాల ఫెడరేషన్ పాలక మండలి ఏర్పాటు చేయాలి

**- కార్పొరేషన్‌కు బడ్జెట్ విడుదల చేయాలి**

**- ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుర్గా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర వ్యాప్తంగా బిసి కులాలతో ఏర్పడిన ఫెడరేషన్ కార్పొరేషన్‌కు అవసరమైన నిధులు బడ్జెట్ ద్వారా విడుదల చేయాలని బిసి ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి, సంక్షేమ సమైక్య ఉపాధ్యక్షులు తొవిటి సదానందం చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసుల కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రామగిరి లింగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర బిసి ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో 11 బిసి కులాల ఫెడరేషన్ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రాథమిక కో ఆపరేటీవ్ సొసైటీల సభ్యుల నుంచి సబ్సిడీ రుణాల కొరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు స్వీకరించినట్లు పేర్కొన్నారు. నేటికి సొసైటీలకు నిధులు ఇవ్వలేదని అన్నారు. బిసిలకు ఇచ్చే లక్ష సబ్సిడీని 11 బిసి కులాల ఫెడరేషన్



కార్పొరేషన్‌కు బడ్జెట్ విడుదల చేయాలని, అలాగే పాలక మండలి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో ఫెడరేషన్ సమితి నుంచి ఎసీ ్స, ఎస్టీ స్థానాలకు తప్ప అన్ని నియోజక వర్గాలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రవి కుమార్, జిల్లా నాయకులు జక్కం దేవేందర్, యాడారం రాజా, ముకుంద చారి, ఆశాడపు లింగయ్య, చందా చంద్ర మోహన్, చందా సతీష్, జక్కం వెంకన్న, బొల్లం విజయ్ కుమార్, బిసి ఫెడరేషన్ కులాల సమితి సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ, గోదావరిఖనిలో ప్రజాదీవెన యాత్ర సక్సెస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా దీవెన యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు చేరవేస్తూ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పర్యటించారు. చేతిలో చెయ్యేసి అడుగులో అడుగేస్తూ మక్కాన్‌సింగ్ గెలుపు కోసం పని నిరంతరం పని చేస్తామని, జనగామ ప్రజానీకం ఆదరించారు. శనివారం జనగామ, గంగానగర్ గోదావరిఖనిలో జరిగిన ఇంటింటికి ఆరు గ్యారెంటీల చేరవేత కార్యక్రమంలో ముందుగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్థానిక జనగామలోని శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రారంభించిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా ప్రతి గడపకు తిరుగుతూ విజయభేరి సభలో తెలంగాణ ప్రదాత తల్లి సోనియమ్మ ప్రకటించి ఆరు గ్యారెంటీలను ప్రతి గడప గడపకు తిరుగుతూ 6 గ్యారెంటీల గురించి వివరిస్తూ, త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, రామగుండం నియోజక వర్గం అభివృద్ధి చెందాంటే మక్కాన్‌సింగ్‌ను గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, పెళ్లయిన ప్రతి గృహిణికి నెలకు 2500 పెన్షన్, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, అధికారంలోకి వచ్చిన తరువాత రెండు లక్షల రైతు రుణ మాఫీ ఒకే దఫాలో చేపడుతామని, విద్యార్థులకు ఉన్నత చదువులకు 5లక్షల రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తామని, 10లక్షల రూపాయల వరకు ఆరోగ్య శ్రీ బీమా వర్తింపజేస్తామని, వృద్ధాప్య పెన్షన్లు నాలుగు వేల రూపాయల వరకు అందజేస్తామని, దళిత బంధు



15లక్షల వరకు, రైతు కూలీలకు 12వేల రూపాయలు, కౌలు రైతులకు 15వేల రూపాయలు అందజేస్తామని, వరి పంటకు బోనస్‌గా 500 రూపాయలు అందజేస్తాని, ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రతి గడపకు తిరుగుతూ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ, ప్రజల్లో చైతన్యం కలుగజేస్తూ బిఆర్ఎస్ పాలన పట్ల వారు చేస్తున్న మోసాలు ఎండగడుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో నిరంతరం ప్రజా క్షేత్రంలో సమస్యల మీద తిరిగాడుతున్న మక్కాన్‌ను గెలిపించుకోవాలని, గతంలో ఎందరికో అవకాశం ఇచ్చారని, ఈ సారి తనకు ఒక అవకాశం ఇచ్చి చూడాలని, అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, బిసి సెల్ అధ్యక్షులు, మైనారిటీ, మహిళా, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, వివిధ డివిజన్ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.

# కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుంది

చందుర్తి, ప్రభాతవార్త.

రోజు రోజుకు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెరుగుతుందని, త్వరలో తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన 150 మంది యువకులు, రైతులు మహిళలు బిజెపి, బిఆర్ఎస్‌పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానికి ప్రజలే సరైన తీర్పును ఇవ్వాలని కోరారు. ఎవరూ పోతే ఎవరు వస్తున్నారో ఒకసారి గమనించాలని అన్నారు. కోట్లాడి తెలంగాణ తెచ్చుకున్నది ఏ ఆంక్షల కోసమో... వాటిని మరిచిపోయి ఇప్పుడు ఉన్న ప్రభుత్వ పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తూ ప్రజలను మభ్య పెట్టడానికి కొత్త నాయకత్వాన్ని తెరపైకి తీసుకు వస్తున్నారని, దానిని మేధావులు, యువకులు, మహిళలు ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. వడ్ల కల్లాలలో రైతులను నిలువు దోపిడీ చేసి రైతు బంధు పేరిట మనల్ని కొట్టి మనకే పెట్టినట్టు కుడిచేత ఇచ్చి ఎడమ చేత గుంజుకుంటున్న సంగతి నిజం కాదా అని అన్నారు. రైతుల రుణ మాఫీ అని చెప్పి, కొంత మంది రైతులకే పరిమితం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఒకేసారి రుణ మాఫీ చేసి, పాసు బుక్కులు రైతులకు అందించిన చరిత్రను రైతు సోదరులు గమనించాలని అన్నారు. ఈ ప్రాంతానికి వైఎస్.రాజశేఖర్ రెడ్డి నీళ్లన్ని తేవాలని ఉద్దేశ్యంతో నిధులు మంజూరు చేసింది కాంగ్రెస్‌పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని, 6 గ్యారెంటీలతో ప్రజల్లోకి వస్తున్న తరుణంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500లకే సిలిండర్, 2లక్షల రైతు రుణ మాఫీ, పక్కా ఇంటి నిర్మాణానికి 5లక్షల వరకు సహాయం, చదువుకునే యువతకు 5లక్షల వరకు యువ వికాసం, మహిళలకు నెలకు 2500, గృహలక్ష్మి, వృద్ధులకు 4వేల పెన్షన్ ఇచ్చే కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి ఎవరూ పోతే ఎవరు వస్తున్నారో గమనించాలని, ఇన్ని రోజులు మన పల్లెలు ప్రజల బాగోగులు ఎందుకు గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తున్నాయో అర్థం అవుతుందని అన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చినప్పుడు ఎందుకు వైద్య శిబిరాల పేరును పల్లెల్లోకి తీసుకు వస్తున్నారు, జడ్పీటిసి నాగం కుమార్, ు రామస్వామి, గణేష్,ప్రభాకర్, ముస్కు ముకుంద రెడ్డి, బండారు శేఖర్, పులి సత్యం, దేవస్వామి, రవీందర్‌మల్లేశం, రాజిరెడ్డి, తర్రె గణేష్, ఆలూరి రవీందర్ రావు, రామచంద్ర,నర్సయ్య,రమేష్, మనోహర్, అంజనీ రావు, కొమురయ్య, గంగాధర్, దశరథం, నరేష్ తదితరులున్నారు.




# ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నేడు హైదరాబాద్‌లోని ఫేవరేట్ గ్రౌండ్‌లో ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడానికి రామగుండం నియోజక వర్గంలోని ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడుగు కృష్ణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో ముందు వరుసలో ముదిరాజ్‌లు నిలిచారని, పాలకులు మనల్ని గుర్తుంచుకోకపోయిన స్వరాష్ట్ర కలను సాకారం చేసుకున్నామని అన్నారు. ఆత్మాభిమానాన్ని మాత్రం చంపుకోలేమని, అణిచివేస్తామని ఆలోచిస్తే తిరగబడుతామని, తరిమికొడుతామని అన్నారు. భరి గీసి గెలుపులో నిలబడుతామని, ముదిరాజులు అంటే సింహాలానే బతుకుతారని, ముదిరాజుల ఐక్యతను చాటుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు తూడి రాజయ్య, గుర్రం సురేష్, పిట్టల హనుమాన్లు, బొజ్జ శ్రీనివాస్, బర్ల మల్లయ్య, పిట్టల ఇస్తారే, కలవేన శ్రీనివాస్, పిట్టల కొమురయ్య, రావుల స్వరాజ్, పిడుగు సిద్ధార్థ, మబ్బు శివ, బర్ల కొమురయ్య తదితరులున్నారు.

# నామినేషన్ వేసిన టిబిజికెఎస్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థలో ఎన్నికల నామినేషన్‌ను టిబిజికెఎస్ శని వారం వేసింది. టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సునీల్ కుమార్ సాహుకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమం సాదా సీదాగా జరిగింది.



# విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను శనివారం జడ్పీటిసి నాగం కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు ఆంగ్ల విద్యను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సనుగుల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఎంపిటిసి మ్యాకల గణేష్, విద్యా కమిటీ చైర్మన్ తిరుపతి, జోగాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, కిష్టంపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జోగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల కిషన్, గుడిపేట ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గుడిమల్ల సురేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ గుర్రం ఉమా తదితరులు పాల్గొన్నారు.



# మంథనిలో బిఎస్‌పి జెండా ఎగుర వేస్తాం

### - నియోజకవర్గ ఇంఛార్జీ రమేష్

*మంథని - ప్రభాతవార్త*



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజవర్గంలో బిఎస్‌పి జెండాను ఎగుర వేస్తామని నియోజకవర్గం ఇంచార్జీ అట్టం రమేష్ తెలిపారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలపైన ప్రజలు విసుగుచెందారని రాబోయో రోజుల్లో రాష్ట్రలో బహుజన జెండా ఎగురుతుందన్నారు. హోం మంత్రి తన గన్‌మెన్‌పైన చేయి చేసుకోవటం భాదాకరమని అలాంటి మంత్రిని క్యాబినెట్‌నుండి తొలగించాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని మంత్రులు చేయిచేసుకునే స్థాయికి దిగజారిపోతున్నారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో బిఎస్‌పి రాష్ట్ర ఈసి సభ్యుడు దేవూనూరి సంపత్, రా ష్ట్ర కోకన్వీనర్ వేగా నరేష్,, జిల్లా కోశాధికారి కందుల రాజన్న, నియోజకవర్గం అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సునిత, మామిడి అనిల్, రాజ్‌కుమార్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలి

### ఎక్లాస్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు అత్యధిక మోజార్టీతో గెలిపించటానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఐఎస్‌టియుసి జాతీయ కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేరవేన లింగయ్యయాదవ్ అన్నారు. శనివారం మండలంలోని ఎక్లాస్‌పూర్‌లో కాం గ్రెస్ పార్టీ 6గ్యారెంటీ పథకాల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6గ్యారెంటీ పతకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అదేవిధంగా మంథని నుండి శ్రీధర్‌బాబు భారీ మోజార్టీతో విజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తాడని ఆయన అన్నారు. మంథని నుండి శ్రీధర్‌బాబును గెలిపించుకోవటానికి ప్రతి ఒక్కరు అంకిత బావంతో కృషిచేయాలన్నారు. ఎక్లాస్‌పూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలాంటిందని ఈ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి అధిత మోజార్టీని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువీధులతో పాటు ఎస్సీ కాలనీలో వారు పాదయా త్ర చేసి గ్యారెంటీ పథకాల స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో డివిసన్ ఎస్సీ సెల్ అద్యక్షుడు మంథని సత్యం, గ్రామశాఖ అద్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పేరవేన రాజేష్,రాధారపు సతీష్, మంథని లింగయ్య, బూడిద లింగమ్మ తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎన్నికలు జరపాలని ముక్తకంఠంతో నినదించిన కార్మికులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ప్రజాస్వామ్య ప్రక్రియ కోసం, అనధికారంగా కొనసాగుతున్న టిబిజికెఎస్ ఆగడాలను అంతం చేయడం కోసం సింగరేణిలో ఎన్నికలు జరగాలని కార్మిక వర్గం ముక్తం కంఠంతో మూకుమ్మడిగా కోరుకుంటుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కె.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ గనిపై, జిడికె 2ఎ గనిపై గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. తప్పకుండా కార్మికులు ఆలోచించి ఎన్నికల్లో ఎఐటియుసి గుర్తు నక్షత్రాన్ని గెలిపించాలని, చుక్క గుర్తు లేకపోతే మన హక్కులే లేవని, పోరాటం మన మార్గమని, కార్మికుల సంక్షేమమే మన లక్ష్యమని, నీతి, నిజాయితీగా పని చేద్దామని, సంస్థను కాపాడుకుందామని వారు కార్మికులను కోరారు. ఈ సమావేశంలో నాయకులు రంగు శ్రీనివాస్, మానాల శ్రీనివాస్, పి.నాగేంద్ర కుమార్, కారంపూడి వెంకన్న, మహేందర్, గంగారపు చంద్రయ్య, ఎవిఎస్ ప్రకాష్ తదితరులున్నారు.

## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఆశీర్వదించండి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆశీర్వదించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిపై శనివారం యూనియన్ గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో బలం, బలగం సింగరేణి కార్మికులని, జెబిసిసిఐ 11వ వేజ్ బోర్డు బిఎంఎస్ కృషి ఫలితంగా సాధించామని, సిఎంపిఎఫ్ భవిష్య నిధి అవినీతికి తావు లేకుండా డిజిటల్ ఆన్‌లైన్ పద్ధతిని త్వరలోనే అమలు పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. 12 సంఘాలు యాజమాన్యం, రాష్ట్ర ప్రభ్వుం పక్షాన చేరి కార్మిక హక్కులను తాకట్టు పెడుతున్నాయని, వీటి నుంచి విముక్తి కల్పించేందుకు బిఎంఎస్ పని చేస్తుందని, ఈ సారి బిఎంఎస్‌ను ఆదరించి, గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, శ్రీమన్నారాయణ, గంగిశెట్టి నర్సింహులు, తాట్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి, చెన్నూరి రమేష్ తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాస్తారోకో

*వేములవాడ, ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తుందని శనివారం బిజెపి ఆధ్వర్యంలో వేములవాడ ఆర్టీసీ బస్ డిపో ముందు రాస్తారోకో చేశారు. దాదాపు గంట పాటు రోడ్డుపై బైఠాయించి ఫ్లకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ ఈ జిల్లాకు మంత్రిగా ఉన్న కెటిఆర్ సిరిసిల్లను అభివృద్ధి చేస్తూ వేములవాడ నియోజక వర్గాన్ని పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. ఈ ప్రభుత్వంలో మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తూ అభివృద్ధిని మరిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముప్పిడి శ్రీనివాస్, గుడిసె మనోజ్, న్యాయవాది రేగుల రాజకుమార్, పిన్నింటి హనుమాన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*



మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు సమ్మయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రరూ.1,25,000చెక్కును శనివారం బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ సమ్మయ్య ఆనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మధు సిఫారసుతో ధరఖాస్తు చేసుకోగా అతనికి చెక్కు మంజూరైందన్నారు. ఈ మేరకు లబ్దిదారునికి చెక్కు అందించారు. తనకు సహాయం చేసిన జడ్పీ చైర్మన్‌పుట్ట మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి,వైస్ ఎంపిపి ఉప ్వరి శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కొయ్యడ రవి, బాద్రపు మల్లేష్, కమ్మగోని బాస్కర్, ఊరడి శ్రీను, కొండె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెగడపల్లి మండలానికి అంబులెన్స్ మంజూరు

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



మండల కేంద్రంతో పాటు చుట్టు గ్రామాలకు అత్యవసర వైద్య సేవలకై హస్పిటల్ వెళ్లుటకు సౌకర్యాం లేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి మండల నాయకులు తీసుకెళ్లగా మంత్రి స్పందించి మండల కేంద్రానికి అంబులెన్స్‌ను మంజూరు చేశారు. అంబులెన్స్‌ను ఆదివారం మంత్రి కొప్పుల ఈశ్వర్ పెగడపల్లిలో ప్రారంభించనున్నారు. అంబులెన్స్ మంజూరు చేసినందుకు మంత్రికి రాష్ట్ర నాయకులు వోరుగంటి రమణరావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు, మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్‌లో ఆరె కటిక సంఘ భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులాలకు, కుల సంఘాలకు తగిన గౌరవాన్ని సిఎం కెసిఆర్ అందిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రామగుండంలో బిఆర్ఎస్ పార్టీకి మద్ధతు తెలిపి భారీ విజయాన్ని అందించాలని కోరారు. డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు జంగపల్లి సరోజన, బాల రాజ్‌కుమార్, నాయకులు నర్సోజి, జక్కుల తిరుపతి, దండు రవి తదితరులున్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఎఐసిసి సెక్రటరీ, కేరళ ఎమ్మెల్యే విష్ణునాథ్

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఎఐసిసి సెక్రటరీ, కేరళ ఎమ్మెల్యే విష్ణునాథ్ శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, వస్తాది కృష్ణ, కోలకాని రాజు, నాగుల విష్ణు, అక్కనపెల్లి నరేష్ తదితరులున్నారు.



# ఎన్నికల నిబంధనలను ప్రతి అధికారి తప్పనిసరిగా పాటించాలి

**- అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల కమీషన్ నిబంధనలను శిక్షణ కార్యక్రమంలో ఆయా అధికారులకు, సిబ్బందికి వివరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. శనివారం రోజున ఐడివోసి సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎన్నికల కమీషన్ ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు ఇటీవల సమావేశం నిర్వహించి సమీక్షించడం జరిగిందని అన్నారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు,నియమావళిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలని అన్నారు.శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను నియోజకవర్గాలలో జరిగే శిక్షణ తరగతులలో ఆయా టీంలకు పూర్తి వివరాలతో వివరించాలని అన్నారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించే విధంగా ఎన్నికల యంత్రాంగాన్ని సమాయాత్తం చేయాలని తెలిపారు.శిక్షణ కార్యక్రమాలను మరిన్ని నిర్వహించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను వివరిస్తామని తెలిపారు.శిక్షణ తరగతుల సమయంలో అందించిన రూల్స్,ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరుగుతుందని,వాటిని తప్పనిసరిగా పఠనం చేసి సిద్దంగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.తిరుపతి,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఎంపిడివోలు, కె.నవీన్‌కుమార్, డి.సంతోష్‌కుమార్, అసెంబ్లీ నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా 52వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ**




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా 52వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు నిర్వహించనున్నట్లు సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. శనివారం రెస్క్యూ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 10, 11వ తేదీలలో నిర్వహించనున్న మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి వ్యాప్తంగా 6 టీంలు పాల్గొంటాయని, ఆర్జీ 1 ఒక టీము, ఆర్జీ 2, 3 ఒక టీం, ఎఎల్‌పి కలిపి ఒక టీం, శ్రీరాంపూర్ ఒక టీం, బెల్లంపల్లి, మందమర్రి ఒక టీం, భూపాలపల్లి ఒక టీము, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూర్ ఒక టీంగా పాల్గొంటాయని జిఎం తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో 16 మందిని ఎంపిక చేసి, నవంబర్ 27 నుంచి డిసెంబర్ 1 వరకు సింగరేణి అతిథ్యమిస్తున్న జాతీయ స్థాయి రెస్క్యూ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలకు ముక్య అతిథిగా సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్, డైరెక్టర్లు బలరాం, డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె.శ్రీనివాస్, జి.వెంకటేశ్వర రెడ్డి, డిడిఎంఎస్ అధికారులు పాల్గొంటారని, అలాగే కార్పొరేట్ స్థాయి జిఎంలు, అన్ని యూనియన్ల ప్రతినిధులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రెస్క్యూ స్టేషన్‌లో పోటీల ఏర్పాట్లను పరిశీలించి, ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండే విధంగా చూడాలని అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, రెస్క్యూ ఇన్‌స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, తిరుపతి తదితరులున్నారు.

## రాజన్న 21 రోజుల హుండీ ఆదాయం ఒక కోటి 68లక్షలు

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి 21 రోజుల హుండీ ఆదాయం ఒక కోటి 68లక్షల 19వేల 763 రూపాయల నగదు, 242.5 మిల్లీ గ్రాముల బంగారం, 13 కిలోల 640 గ్రాముల వెండి సమకూరిందని, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌లో జరిగిన హుండీ కౌంటింగ్‌లో దేవస్థాన ఉద్యోగులు భ్రమరాంబిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం

**- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి - ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథ్**

**వేములవాడ, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ అన్నారు. వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు 6 గ్యారెంటీల పథకాలపై ప్రచారం నిర్వహించారు. వేములవాడ పట్టణంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో శనివారం పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఐసిసి సెక్రటరీ విశ్వనాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు కార్యకర్త 6 గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేయాలని కోరారు. పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కర్ణాటక తరహాలోనే తెలంగాణలో కూడా అభివృద్ధి పథకాలు అమలు చేస్తామని అన్నారు. అన్ని వర్గాలకు ముఖ్యంగా మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఒక్కసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.



# అక్టోబర్ 11లోపు ఆయుష్ విభాగంలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు సమర్పించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అక్టోబర్ 11లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని ఆయుష్ విభాగంలో ఉన్న ఖాళీల పోస్టుల భర్తీకి ఆసక్తి, అర్హత గల వారు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద ఆయుష్ విభాగంలో 1 ఆయుర్వేద వైద్యాధికారి పోస్టు, 3 ఆయుర్వేద ఫార్మాసిస్ట్, 1 హోమియోపతి ఫార్మాసిస్ట్, 1 యునాని ఫార్మసిస్ట్, 1 నేచురోపతి ఫార్మాసిస్ట్ పోస్టులు, 1 స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ, 2 స్వీపర్ కం నర్సింగ్ ఆర్డర్లీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, సంబంధిత అర్హత సర్టిఫికేట్లతో అక్టోబర్ 11 సాయంత్రం 5గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం పెద్దపల్లి నందు సమర్పించాలని, దీనికి సంబంధించిన దరఖాస్తు ఫారం జిల్లా వెబ్ సైట్ నందు ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని వెల్గటూర్, అంబారిపేట ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి శ్రీధర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ఓపి రిజిస్టర్, మందుల స్టాక్, ఇమ్యునైజేషన్ రికార్డులను ఆయన పరిశీలించారు. పిల్లలు, శిశువులు, గర్భిణీ స్త్రీలకు షెడ్యూల్ ప్రకారం అవసరమైన టీకాలు అందేలా చూడాలని ఆయన సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రజలను అప్రమత్తం చేసి సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు రమేష్, శ్రావణ్‌కుమార్, లవన్‌కుమార్, జగన్నాథం శ్రీనివాస్, రమణ వల్లి, నలిని, స్టాఫ్ నర్స్ రాజమణి మల్లేష్, శ్వేత, జయమ్మ, శ్రీలత,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు

**- జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** నేరాలను నియంత్రిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు.ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో అంతర్ జిల్లా పోలీస్ బార్డర్ చెక్‌పోస్టు,కమాండ్ కంట్రోల్‌ను శనివారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘీక కార్యక్రమాలను నివారించేందుకు ఇట్టి చెక్‌పోస్టు ఉపయోగపడుతుందని, ఇటీవల దుండగులు దేవాలయాల్లో చోరీలతో పాటు ఇతర నేరాలకు పాల్పడుతున్నారని,నేరాలకు పాల్పడి తప్పించుకునే క్రమంలో రాయపట్నం మీదుగా మంచిర్యాల వైపు వెళ్తూ అక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు.ఇలాంటి నేరాలు నియంత్రణ కోసం దాతలు,గ్రామస్తుల సహకారంతో చెక్‌పోస్టును నిర్మించడం జరిగిందని,ఇందుకు సహకరించిన వారందరినీ అభినందించారు.ఇట్టి చెక్‌పోస్టు ద్వారా 24 గంటలు నిఘా ఉంటుందని, సిసి కెమెరాలు సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటస్వామి,ధర్మపురి సిఐ రమణామూర్తి, వివిధ మండలాల ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.